TS-11-0036701

# నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక

తెలంగాణ, సంపుటి : 01 సంచిక : 34 శనివారం, అక్టోబర్ 03, 2026, పేజీలు - 12 వెల : 2/-

సత్యం ఒక్కటే
ధైర్యాన్నిస్తుంది
- స్వామి వివేకానంద

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

## డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా
# అల్పాహార పథకం

**పాఠశాలల్లో అల్పాహార పథకం.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు**

**సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందాలు**

**నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో వంటశాలల కోసం ముందుకొచ్చిన ప్రైవేటు సంస్థలు**

**నవంబర్ 30 కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎం రేవంత్ ఆదేశం**

**ఆహార నాణ్యత కు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన**



**హైదారాబాద్, అక్టోబర్ 02 :**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అమలు చేయనున్న అల్పాహార పథకం ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారు. డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు వీలుగా నవంబర్ 30 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పథకంలో భాగంగా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాలు నేడు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి.
జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అత్యాధునిక వంటశాలల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌కు మిగతాది 2లో...

# హాకీలో స్వర్ణం

**44 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన మహిళల హాకీ టీమ్**

**ఆసియా గేమ్స్ మహిళల హాకీలో భారత్‌కు స్వర్ణ పతకం**

**ఫైనల్లో చైనాపై 1-0 తేడాతో ఉత్కంఠభరిత విజయం**

**2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించిన భారత్**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 02 :**
భారత మహిళల హాకీ జట్టు అద్భుతం చేసింది. ఏళ్ల తరబడి ఊరిస్తున్న ఆసియా గేమ్స్ స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. ఏకంగా 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ శుక్రవారం జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాను ఓడించి పసిడి పతకాన్ని ముద్దాడింది. ఈ చారిత్రాత్మక విజయంతో భారత క్రీడా ప్రపంచంలో సంబరాలు అంబరాన్నంటాయి. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు 1-0 తేడాతో చైనాపై గెలుపొందింది. ఆట తొలి క్వార్టర్‌లోనే లాల్‌రెమ్‌సియామి హ్మర్జోతే అద్భుతమైన ఫీల్డ్ గోల్ చేసి భారత్‌కు ఆధిక్యాన్ని అందించింది. మిగతాది 2లో...

# గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి

**గాంధీ ఆశయాల స్ఫూర్తితోనే మా పాలన**

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**గాంధీ భవన్‌లో గాంధీ జయంతి వేడుకలు**

**హైదారాబాద్, అక్టోబర్ 02(ఆర్ఎన్ఎ):**



**హైదారాబాద్, అక్టోబర్ 02 :**
గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన నివాళు లర్పించారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, వివక్ష లేని సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గాడ్సే భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, స్వాతంత్ర్య ఉద్యమ మిగతాది 2లో...

# మీరు నా ఆరాధ్య దైవం

**మోదీతో అంటూ స్మిత్ భావోద్వేగం**

**హైదుబాయ్ హీరో పైలట్ స్మిత్ మచ్చర్‌కు ఫోన్ చేసిన ప్రధాని మోదీ**

**స్మిత్ ధైర్యసాహసాలను కొనియాడి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష**

**దాడి సమయంలో హనుమాన్ చాలీసా పఠించానని ప్రధానికి వివరించిన పైలట్**

**వైద్య సహాయంతో పాటు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చిన ప్రధాని**


వివరాలు 2లో

# కరవుసీమ ఇకపై కనకసీమ



**మదనపల్లెలో "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్" శంకుస్థాపన**

**సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారన్న చంద్రబాబు**

**మూడేళ్లలో 36 ప్రాజెక్టులు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వ్యాఖ్య**




**మదనపల్లె అక్టోబర్ 02 :**
కరవుపీడిత రాయలసీమ తలరాతను, రూపురేఖలను మార్చేందుకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను తీసుకొచ్చామని, ఈ ప్రాంతాన్ని ఫ్రూట్ బౌల్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 2లో...



# కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ

**టీజీ ట్రాన్స్‌కోలో 26 శాతం వాటాల విక్రయాన్ని ఆపాలని వినతి**

**ఇది విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు తొలి అడుగని ఆందోళన**

**కాంగ్రెస్ జాతీయ విధానాలకు ఇది విరుద్ధమని లేఖలో ప్రస్తావన**

**హైదారాబాద్, అక్టోబర్ 02 :**
తెలంగాణలోని కీలక విద్యుత్ రంగ సంస్థల్లో వాటాల విక్రయం లేదా ప్రైవేటీకరణ ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖ రాశారు. టీజీ ట్రాన్స్‌కోలో 26 శాతం వాటాలను ఐపీఓ మిగతాది 2లో...

## గాంధీ ఆరాధించిన రాముడు
# ధనికుల దేవుడా

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై బండి సంజయ్ ఫైర్**

**గాంధీ ఆశయాలను ప్రధాని మోదీ నెరవేరుస్తున్నారని, నిజమైన వారసులు బీజేపీయేనని వ్యాఖ్య**

**ఖైరతాబాద్ ఉపఎన్నికలో హిందూ ఓట్లను ఏకం చేసి బీజేపీని గెలిపిస్తామని ధీమా**



**హైదారాబాద్, అక్టోబర్ 02 :**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం గాంధీ జయంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జమ్మికుంటలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి మిగతాది 2లో...

# కొడంగల్‌లో సభ పెడతాం

**రేవంత్ కు చెమటలు పట్టిస్తాం**

**ఖైరతాబాద్ లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం**

**తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర వ్యాఖ్యలు**



**హైదారాబాద్, 02 :**
తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ పోరు మరింత తీవ్రమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే భారీ బహిరంగ సభ నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసురుతామని బీఆర్ఎస్ ప్రకటించింది. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి మిగతా 2లో...

# రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు

**19,000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు**

**కరవు పరిస్థితులపై ప్రతిపక్షాలు ఆనందం**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా**



**హైదారాబాద్, అక్టోబర్ 02 :**
తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు నిరంతరాయంగా సరఫరా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు. కరెంట్ కష్టాలు తలెత్తకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం, నల్గొండలోని తన క్యాంప్ కార్యాలయంలో మిగతాది 2లో...

# గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

చరిత్రను వక్రీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన గాంధీజీ ఆశయాలు సదా స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గాంధీజీ చూపిన మార్గంలోనే తమ ప్రభుత్వం పయనిస్తోందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులందరికీ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉద్దేశంతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల'ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వివక్షకు తావులేని సమసమాజ నిర్మాణమే ప్రజా పాలన అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఇతర రాష్ట్రాల నుంచి 19,000 మెగావాట్లకు పైగా విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో సుమారు ఐదు గంటల పాటు విద్యుత్, కరవు పరిస్థితులపైనే కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. గతంలో తాను సబ్‌స్టేషన్లలోని లాగ్‌బుక్‌లను తనిఖీ చేసినప్పుడు, కొందరు ఆపరేటర్లు విద్యుత్ సరఫరాలో జరుగుతున్న వ్యత్యాసాలను అంగీకరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. సింగరేణి బొగ్గు లింకేజీ, నైనీ బ్లాక్ సమస్యలను సత్వరమే పరిష్కరించి, బొగ్గు సరఫరాను పునరుద్ధరించేలా ప్రత్యేక దృష్టి సారించమన్నారు. నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి ద్వారా నియోజకవర్గానికి 5,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొనడంపై ప్రతిపక్షాలు రాజకీయానందం వ్యక్తం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధిస్తారని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా విక్రయించి నిధులు సమీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ జాతీయ నాయకత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజాధనంతో నిర్మితమైన టీజీ ట్రాన్స్‌కో, రాష్ట్ర విద్యుత్ సరఫరా వ్యవస్థకు వెన్నెముక వంటిదని హరీశ్ రావు తన లేఖలో పేర్కొన్నారు. వేలాది కిలోమీటర్ల మేర విస్తరించిన విద్యుత్ లైన్లు, హై-వోల్టేజ్ సబ్‌స్టేషన్లతో కూడిన ఈ సంస్థ అత్యంత విలువైన ఆస్తి అని వివరించారు. ట్రాన్స్‌కోలో ప్రైవేట్ వాటాలకు అనుమతినిస్తే, భవిష్యత్తులో టీజీ జెన్‌కో, సింగరేణి, డిస్కమ్‌ల ప్రైవేటీకరణకు కూడా ఇది మార్గం సుగమం చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ 2019 ఎన్నికల మేనిఫెస్టో, 2023 రాయ్‌పూర్ తీర్మానాలకు విరుద్ధమని హరీశ్ రావు ప్రశ్నించారు. వ్యూహాత్మకంగా ప్రాధాన్యత లేని, నష్టాల్లో ఉన్న సంస్థల్లో మాత్రమే పెట్టుబడుల ఉపసంహరణకు కట్టుబడి ఉన్నామని గతంలో కాంగ్రెస్ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీ వంటి సంస్థలను ప్రైవేటీకరిస్తుంటే తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్, రాష్ట్రంలో అధికారంలోకి రాగానే అందుకు భిన్నంగా వ్యవహరించడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని నిలదీశారు. విద్యుత్ సంస్థల యాజమాన్య హక్కులపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

కాగా, ప్రైవేటీకరణ, వాటాల విక్రయం లేదా పబ్లిక్ ఇష్యూపై ఇప్పటి వరకు ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని టీజీ ట్రాన్స్‌కో వర్గాలు వెల్లడించాయి.

# హాకీలో స్వర్ణం



(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత చైనా గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ, భారత రక్షణ శ్రేణి గోడలా నిలిచింది. ముఖ్యంగా, గోల్ కీపర్ సవితా పూనియా ఒక కీలకమైన పెనాల్టీ స్ట్రోక్‌ను అడ్డుకుని జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. చివరి నిమిషం వరకు ఆధిక్యాన్ని కాపాడుకున్న భారత అమ్మాయిలు చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు.భారత మహిళల హాకీ జట్టుకు ఆసియా క్రీడల్లో ఇది రెండో స్వర్ణం మాత్రమే. చివరిసారిగా 1982లో న్యూఢిల్లీలో జరిగిన ఆసియా గేమ్స్‌లో భారత్ స్వర్ణం సాధించింది. మళ్లీ ఇన్నేళ్లకు ఆ ఘనతను పునరావృతం చేసింది. ఈ విజయంతో భారత జట్టు 2028లో జరగనున్న లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించడం మరో విశేషం. ఈ టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఫైనల్‌కు ముందు సెమీఫైనల్లో దక్షిణ కొరియాపై 2-0 తేడాతో గెలిచిన విషయం తెలిసిందే. ఈ చారిత్రాత్మక విజయంపై క్రీడా లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. కాగా, తాజా స్వర్ణంతో ఈ ఆసియా క్రీడల్లో భారత్ బంగారు పతకాల సంఖ్య 16కి పెరిగింది.

# కొడంగల్‌లో సభ పెడతాం

(మొదటి పేజీ తరువాయి)

తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "కొడంగల్‌లో మేము పెట్టబోయే సభతో ముఖ్యమంత్రికి చెమటలు పట్టిస్తాం" అని ఆయన హెచ్చరించారు. సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి సభ ముగిసిన తర్వాత కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ ఉంటుందని తలసాని స్పష్టం చేశారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియోజకవర్గమైన సిరిసిల్లలో సభ నిర్వహించడాన్ని ఆయన ప్రస్తావించారు. సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా? అని ప్రశ్నిస్తూ... సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఆ సభ వల్ల సీఎంకు రాజకీయంగా నష్టమే జరిగిందని అన్నారు. ఇదే సందర్భంగా, ఖైరతాబాద్ ఉపఎన్నికపై తలసాని పూర్తి ధీమా వ్యక్తం చేశారు. ఆ ఎన్నికలో బీఆర్ఎస్ వందకు వంద శాతం గెలుస్తుందని జోస్యం చెప్పారు. పార్టీ మారిన దానం నాగేందర్‌పై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, ఈసారి ఓటింగ్ శాతం కూడా పెరుగుతుందని అన్నారు. డబ్బులు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయరని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ నుంచి తమ పార్టీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడాన్ని కూడా తలసాని తప్పుబట్టారు. సభలో తాము చేయని దానికి, బయట జరిగిన వివాదానికి స్పీకర్‌కు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు.

# గాంధీ ఆరాధించిన రాముడు ధనికుల దేవుడా

(మొదటి పేజీ తరువాయి)

నివాళులు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధీ వారసత్వం తమదేనని చెప్పుకునే నైతిక అర్హత ఆ పార్టీలకు లేదని ఆయన విమర్శించారు. శ్రీరాముడిని "ధనికుల దేవుడు"గా అభివర్ణించిన కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.నిత్యం 'రామ' నామాన్ని జపించిన గాంధీ ఆరాధించిన రాముడు, కేవలం ధనికులకే దేవుడా, లేక ప్రజలందరి దేవుడా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలను బండి సంజయ్ ప్రశ్నించారు. గాంధీజీ సత్యం, ధర్మం, న్యాయంతో కూడిన సనాతన ధర్మాన్ని పాటించారని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్, వారసత్వ రాజకీయాలు, అవినీతి, హిందూత్వ వ్యతిరేకత విధానాలతో నడిచే "ఇటలీ నేషనల్ కాంగ్రెస్" అని, దీనిని నడిపిస్తున్నది "డూప్లికేట్ గాంధీ కుటుంబం" అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే హిందూ సమాజాన్ని విభజించే కుట్రలు చేస్తోందని విమర్శించారు.మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కూడా బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమై గాంధీ, అంబేద్కర్ వంటి జాతీయ నేతల జయంతి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓటమి అనంతరం ప్రజా జీవితానికి దూరమైన కేసీఆర్, ప్రపంచంలోనే అత్యంత అహంకారపూరిత నాయకుడని దుయ్యబట్టారు. గాంధీ కలలు కన్న రామరాజ్యం, స్వచ్ఛ భారత్ వంటి ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం నెరవేరుస్తోందని, గాంధీకి నిజమైన వారసులు తామేనని ఆయన స్పష్టం చేశారు.

త్వరలో జరగనున్న ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, ఈ ఎన్నిక రావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని సంజయ్ ఆరోపించారు. ఆ నియోజకవర్గంలోని 2 లక్షల మంది హిందూ ఓటర్లను విస్మరించి, కేవలం 32,000 ముస్లిం ఓట్లపైనే కాంగ్రెస్ ఆశలు పెట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసినా ప్రజలు వారిని తిరస్కరిస్తారని, ఖైరతాబాద్‌లో హిందూ ఓటర్లను ఏకం చేసి బీజేపీని గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. "డబుల్ ఇంజిన్" సర్కారుతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# మీరు నా ఆరాధ్య దైవం

## మోదీతో అంటూ స్మిత్ భావోద్వేగం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 02 :**

విమానంలో తోటి పైలట్ దాడిని ఎదుర్కొని, 174 మందికి పైగా ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన ఫ్లైదుబాయ్ విమాన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం యూఏఈలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్మిత్ యోగక్షేమాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు.

ఆయన ధైర్యసాహసాలను కొనియాడుతూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రధాని నుంచి ఫోన్ కాల్ రావడంతో స్మిత్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తనకు అతిపెద్ద ఆరాధ్య దైవం, ఆదర్శప్రాయుడు ప్రధాని మోదీయేనని, ఆయనతో మాట్లాడే అవకాశం వస్తుందని కలలో కూడా ఊహించలేదని ఆనందం వ్యక్తం చేశారు.

దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాక్‌పిట్‌లో ఉన్న కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై తోటి పైలట్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడి కుప్పకూలినప్పటికీ, స్మిత్ అసామాన్యమైన ధైర్యాన్ని ప్రదర్శించారు. చివరి క్షణంలో కాక్‌పిట్ డోర్ లాచ్‌ను నొక్కి తలుపు తెరిచారు.

దీంతో ప్రయాణికులు వెంటనే లోపలికి ప్రవేశించి, దాడి చేస్తున్న పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. స్మిత్ సమయస్ఫూర్తి వల్ల 9/11 తరహా పెను ప్రమాదం తప్పిందని, 174 మందికి పైగా సురక్షితంగా బయటపడ్డారని ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రధానితో సంభాషణ సందర్భంగా స్మిత్ ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాను కష్ట సమయాల్లో ఉన్నప్పుడు హనుమాన్ చాలీసా పఠిస్తానని, విమానంలో దాడి జరిగినప్పుడు కూడా ప్రాణాలతో పోరాడుతూ హనుమాన్ చాలీసానే చదువుకున్నానని వివరించారు.

అనంతరం ప్రధాని మోదీ, స్మిత్ తల్లి గీతా బెన్‌తో కూడా మాట్లాడారు. భగవద్గీత విలువలు, బోధనలతో కుమారుడిని పెంచినందుకు ఆమెను అభినందించారు. స్మిత్ త్వరగా కోలుకోవడానికి అవసరమైన వైద్య సహాయంతో పాటు అన్ని విధాలుగా కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రధాని మోదీ వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# కరవుసీమ ఇకపై కనకసీమ

(మొదటి పేజీ తరువాయి)

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'రాయలసీమ హార్టికల్చర్ హబ్', 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'లకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారని అన్నారు. రూ. లక్ష కోట్ల పెట్టుబడితో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, కరవు సీమ ఇకపై కనకసీమగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. 2026 అక్టోబర్ 2వ తేదీ ఈ ప్రాంత చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అదనంగా ఆరు లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలను విస్తరిస్తామని, ఈ హబ్ ద్వారా పంటల ఉత్పత్తి, ధరల స్థిరీకరణ సాధ్యమవుతుందని వివరించారు.



ఎన్టీ రామారావు ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళుతున్నామని, హంద్రీనీవా లేకపోతే మదనపల్లె ప్రాంతం వలసలతో ఖాళీ అయ్యేదని గుర్తుచేశారు. మూడేళ్లలో రూ.35,000 కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. హంద్రీనీవా ఫేజ్-2, వెలిగొండ ఫేజ్-2, మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీని 'ఆంధ్రా బిడ్డ' అని అభివర్ణించిన చంద్రబాబు, తిరుమలకు ఉచితంగా ఎలక్ట్రిక్ బస్సులు అందించడంపై ప్రశంసించారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయని, దాన్ని కూడా పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు.

## రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి: పవన్ కల్యాణ్

రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా (గ్లోబల్ హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దే ప్రాజెక్టుకు శుక్రవారం అంకురార్పణ జరిగింది. మదనపల్లెలో 'రాయలసీమ రైజింగ్' పేరుతో చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... రూ. లక్ష కోట్ల పెట్టుబడితో చేపడుతున్న ఈ ప్రాజెక్టుతో రాయలసీమ రైతుల తలరాతలు మారబోతున్నాయని, ఇది ఒక చరిత్రాత్మక ఘట్టమని అన్నారు. కష్టపడి పనిచేసే సీమ రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి, సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని కొనియాడారు. హార్టికల్చర్ హబ్‌తో పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయనున్న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు కూడా పునాదిరాయి వేశామన్నారు.

ఈ ప్రాజెక్టు ద్వారా సీమలోని కరవు పీడిత ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగును గణనీయంగా పెంచుతామని, సూక్ష్మ సేద్యం ద్వారా నీటి సంరక్షణకు పెద్దపీట వేస్తామని పవన్ తెలిపారు. రైతులు పండించే నాణ్యమైన పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ మెగా ప్రాజెక్టులతో రాయలసీమ జిల్లాల్లోని లక్షలాది మంది రైతులకు స్థిరమైన ఆర్థిక భద్రత లభిస్తుందని... ఈ ప్రాజెక్టు దేశ వ్యవసాయ రంగంలోనే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీఎం చంద్రబాబు గారూ.. 'నన్ను ఆంధ్రా బిడ్డగా భావించండి.. రాష్ట్రానికి ఏం చేయగలనో చెప్పండి': అనంత్ అంబానీ

రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల తనకున్న అభిమానాన్ని, రాష్ట్ర అభివృద్ధికి చేయూతనివ్వాలన్న తన సంకల్పాన్ని బలంగా చాటిచెప్పారు. "నన్ను మీ ఆంధ్ర బిడ్డగా భావించండి. రాష్ట్రానికి నేనేం చేయాలో, ఏ సేవ అందించాలో మీరే మార్గనిర్దేశం చేయండి" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆయన వినమ్రంగా కోరారు.

గ్లోబల్ హార్టికల్చర్ హబ్, 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' (ఐఎస్ఏ) శంకుస్థాపన కార్యక్రమంలో అనంత్ అంబానీ చేసిన ప్రసంగం సభికులను, వేదికపై ఉన్న ప్రముఖులను విశేషంగా ఆకట్టుకుంది. ఆయన ప్రసంగం ముగిసిన వెంటనే సీఎం చంద్రబాబు అనంత్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని అభినందించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ కూడా ఆయన ప్రసంగాన్ని ప్రశంసించారు.



ఈ సందర్భంగా అనంత్ అంబానీ మాట్లాడుతూ.. రాయలసీమలో ఏర్పాటవుతున్న హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. "ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) తరహాలోనే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కూడా ఉన్నత ప్రమాణాలతో ఎదుగుతుంది. ఈ సంస్థ ద్వారా అన్నదాతలను వారి కమతాలకే సీఈఓలుగా మారుస్తాం. ఆంధ్రభూమి స్వర్ణభూమిగా మారడం ఖాయం" అని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కలలుగన్న 'వికసిత్ భారత్' స్వప్నాన్ని తనలాంటి యువత సాకారం చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల ఏర్పాటుకు దేశవ్యాప్తంగా రూ.1 లక్ష కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు వెల్లడించారు. 'కియో కృషి' ద్వారా రైతులకు జియో పూర్తి సహకారం అందిస్తుందని, 'దేశ్ సేవా-కిసాన్ సేవా' తమ నినాదమని స్పష్టం చేశారు. 'పశు సేవా హీ ప్రభు సేవా' అని తాను విశ్వసిస్తానని, 'వంతారా' ద్వారా జంతు సంరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఏపీలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అద్భుతంగా ఉందని, అందుకే రాష్ట్రం పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోందని కొనియాడారు.

# డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అల్పాహార పథకం

(మొదటి పేజీ తరువాయి)

మద్దతుగా జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు ముందుకొచ్చాయి. నాగర్‌కర్నూల్‌లో కిచెన్ ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్ తరఫున సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును, వికారాబాద్‌లో కిచెన్ ఏర్పాటుకు చైన్ ల్యాబ్స్ ఇండియా తరఫున ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందజేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే ఆహారంలో కేలరీలను లెక్కించేందుకు ప్రత్యేక యాప్‌లను వినియోగించాలని సూచించారు. స్థానిక ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మెనూ ఉండాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దీర్ఘకాలం కొనసాగేలా సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పోషకాహారం విలువలను పెంచి, హాజరుశాతాన్ని మెరుగుపరచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్రదాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

## అక్కన్నపేట్ పి హెచ్ సి లో బీజేపీ నాయకుల శ్రమదానం



**చర్చ:- అక్కన్నపేట** : హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాసేవను పురస్కరించుకొని కేంద్ర, రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు చేపట్టిన సేవా సంకల్ప అభియాన్ - సేవ లో నా భాగస్వామ్యం లో భాగంగా అక్కన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రమదానం నిర్వహించారు బిజెపి మండల అధ్యక్షుడు రామంచ. మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పి హెచ్ సి. పరిసరాలను శుభ్రం చేశారు ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. అధికారం హోదా ఏది కాదని ఇది బాధ్యత అని ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవతో నిరూపించారని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యవస్థను పరిశుభ్రంగా పారదర్శకంగా ఉంచుకోవడమే ఆయనకు అందించే నిజమైన బహుమతి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సహకార విభాగం కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు. జిల్లా కార్యవర్గ సభ్యురాలు మేడబోయిన స్వరూప. వరంగల్ జిల్లా ఇన్చార్జి గూగుల్లో తిరుపతి నాయక్. మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్. ఉపాధ్యక్షుడు సిరికొండ జగదీశ్వర చారి. నాయకులు కుంట స్వప్న రెడ్డి గంగుల కుమార్. గిరిమిల్ల రాజు. భూక్య సుమన్. జంగపల్లి యాదగిరి మేడ బోయిన స్వామి. తేజ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**దచర్చ:- కోహెడ** :హుస్నాబాద్ నియోజకవర్గం లోని కోహెడ మండల కేంద్రంలో వ్యవసాయం మార్కెట్ కమిటీ యార్డులో శుక్రవారం రోజున మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు గాంధీజీ ఆశయాలే స్ఫూర్తి అని. కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజ్ కమిటీ డైరెక్టర్ లతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సత్యం అహింస శాంతి. సిద్ధాంతాలను స్మరించుకుంటూ గాంధీజీ ఆశయాలను కొనసాగించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గాదాసు రాజేందర్. శ్రీశైలం మహేష్ కుమార్ బిగువు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతన క్యాంటిన్

### ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.....





**సత్తుపల్లి ఆర్ సి / అక్టోబర్ 2 / నేటి చర్చ** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో రోగులు మరియు వారి బంధువుల సౌకర్యార్థం నూతన క్యాంటీన్ ను ఏర్పాటు చేశారు. ఈ క్యాంటీన్ ను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రా ర ం భి ం చా ర ు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రిహాన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత,సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు మొరిశెట్టి సాంబశివరావు, ఫయాజ్, ఇనపనూరి కుమారి, హాస్పిటల్ సూపరింటెండెంట్, ఆసుపత్రిడాక్టర్లు, సిబ్బంది,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు బొంతు వేణు, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నేతలు, యూత్ కాంగ్రెస్ నేతలు, ప్రజలు,కార్యకర్తలుపాల్గొన్నారు...

## అదనపు కట్నం, భూమి కోసం వేధింపులతో

### పురుగుమందు సేవించి నాలుగు నెలల గర్భిణి మృతి







**ములుగు బ్యూరో, అక్టోబర్ 2 (చర్చ న్యూస్):** ఏటూరునాగారం మండలం రోహీర్ గ్రామానికి చెందిన 25 ఏళ్ల స్వర్ణలత మృతి ఘటనపై ఏటూరునాగారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలి తండ్రి దుర్గం లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైం నంబర్ 169/2026, సెక్షన్ 80 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఫిర్యాదు ప్రకారం.. స్వర్ణలత 2025 మే 29న అదే గ్రామానికి చెందిన 28 ఏళ్ల హరీష్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. ప్రస్తుతం స్వర్ణలత నాలుగు నెలల గర్భిణిగా ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అదనపు కట్నం, భూమి కోసం భర్త హరీష్, అత్త వజ్రమ్మ, మామ లింగయ్య తన కుమార్తెను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని మృతురాలి తండ్రి ఆరోపించారు.అక్టోబర్ 2న ఉదయం సుమారు 9 గంటల సమయంలో స్వర్ణలత గుర్తుతెలియని పురుగుమందు సేవించినట్లు సమాచారం అందడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఏటూరునాగారం ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ఉదయం సుమారు 10 గంటలకు వైద్యులు ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై క్రైం నంబర్ 169/2026, సెక్షన్ 80 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి, సాక్ష్యాధారాల ఆధారంగా చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# సింగరేణి టెండర్లలో 10% - 20% కమీషన్ దందా.. ఇవ్వకపోతే ఫైల్ క్యాన్సిల్!

### అగ్రిమెంట్ నుంచి బిల్లు వరకు ప్రతి టేబుల్ పై మామూళ్ల వసూళ్లు.. బయటకు చెబితే కక్షసాధింపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 29:**
సింగరేణి సంస్థలో టెండర్లు అంటేనే కాంట్రాక్టర్లకు గుండెల్లో గుబులు పుడుతోంది. టెండర్ వస్తే చాలదు, ఆ ఫైల్ కదలాలంటే, అగ్రిమెంట్ చేతికి రావాలంటే, పని మొదలు పెట్టి బిల్లు తీసుకోవాలంటే ప్రతి దశలోనూ అధికారులకు కమీషన్ ముట్టజెప్పాల్సిన దుస్థితి ఏర్పడింది. కమీషన్ ఇవ్వని కాంట్రాక్టర్ల ఫైళ్లను నెలల తరబడి తొక్కిపెట్టి, చివరకు టెండర్లను క్యాన్సిల్ చేసే తీరు సింగరేణిలో సర్వసాధారణంగా మారిందనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి.

**టెండర్ వచ్చినా అగ్రిమెంట్ రాదు..**
సింగరేణిలో సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, ట్రాన్స్ పోర్ట్, హార్టికల్చర్, శానిటేషన్ వంటి వందల కోట్ల పనులకు ప్రతి నెలా టెండర్లు పిలుస్తారు. నిబంధనల ప్రకారం టెండర్ ఓపెన్ అయి, ాా1 గా నిలిచిన కాంట్రాక్టర్ కు 7 నుంచి 15 రోజుల్లో అగ్రిమెంట్ చేసి వర్క్ ఆర్డర్ ఇవ్వాలి. కానీ ఇక్కడ పరిస్థితి పూర్తి భిన్నం.
టెండర్ L1 గా వచ్చిన వెంటనే సంబంధిత శాఖ అధికారులు కాంట్రాక్టర్ కు పరోక్షంగా కబురు పంపుతున్నారని ఆరోపణ. 10% నుంచి 20% వరకు కమీషన్ ఇస్తేనే ఫైల్ ముందుకు కదులుతుంది. ఇవ్వకపోతే ఆ ఫైల్ ను తమ టేబుల్ లోనే నెలల తరబడి పెట్టుకుంటున్నారు. చిన్న చిన్న సాంకేతిక కారణాలు, ఎస్టిమేషన్ లో తేడా, బడ్జెట్ లేదు అంటూ సాకులు చెప్పి చివరకు ఆ టెండర్ ను క్యాన్సిల్ చేస్తున్నారు. దీంతో నెలల పాటు ఎదురుచూసిన కాంట్రాక్టర్ నష్టపోతున్నారు. మళ్లీ అదే పనికి రీ-టెండర్ పిలిచి తమకు అనుకూలంగా ఉన్న వారికి అప్పగించడం జరుగుతోందని పలువురు కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అగ్రిమెంట్ ఇచ్చేది డేట్ లేకుండా..**
ఒకవేళ కాంట్రాక్టర్ కమీషన్ ఇవ్వడానికి ఒప్పుకుంటే అప్పుడు అసలు కథ మొదలవుతుంది. అగ్రిమెంట్ పేపర్లను సిద్ధం చేసి




అధికారులు తమ వద్దే ఉంచుకుంటారని, కమీషన్ డబ్బులు చేతికి అందిన వెంటనే డేట్ కూడా వేయకుండా కాంట్రాక్టర్ చేతికి ఇస్తున్నారని సమాచారం. డేట్ వేయకపోవడం వెనుక కూడా పెద్ద ఎత్తున మతలబు ఉందని చెబుతున్నారు. పని ఆలస్యమైతే పెనాల్టీ వేయడానికి, బిల్లుల్లో కోత విధించడానికి ఈ డేట్ లేని అగ్రిమెంట్ ను అడ్డుపెట్టుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**పని మొదలు పెడితే బిల్లుకు 1% - 2% మామూలు..**
ఎలాగోలా అగ్రిమెంట్ తీసుకుని పని మొదలు పెడితే అక్కడితో కష్టాలు తీరవు. ప్రతి బిల్లుకు 1% నుంచి 2% వరకు మామూలు చెల్లించాల్సిందే. బిల్లు తయారు చేసే కింది స్థాయి ఉద్యోగి నుంచి మొదలుపెడితే ఎంబీ రాసే ఇంజనీర్, బిల్లును పరిశీలించే మేనేజర్, ఫైనాన్స్ లో పాస్ చేసే అధికారి వరకు ప్రతి ఒక్కరికి వాటా ఇవ్వాల్సిందే. ఇవ్వకపోతే బిల్లులో ఏదో ఒక తప్పు వెతికి పెండింగ్ లో పెడుతున్నారు. దీంతో పని చేసి, అప్పులు తెచ్చి కార్మికులకు జీతాలు ఇచ్చిన కాంట్రాక్టర్ బిల్లు కోసం నెలల తరబడి తిరగాల్సి వస్తోంది.
కొత్తగూడెం, రామగుండం, భూపాలపల్లి, మణుగూరు, ఇల్లందు ఏరియాల్లో ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉందని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. 50 లక్షల పనికి 5 నుంచి 10 లక్షల వరకు కమీషన్ అడుగుతున్నారని, అది ఇవ్వలేక చాలామంది చిన్న కాంట్రాక్టర్లు టెండర్లకు దూరంగా ఉంటున్నారని సమాచారం.

**నోరు తెరిస్తే కక్ష సాధింపు..**
ఈ విషయాన్ని ఎవరైనా బయటకు చెప్పినా, పై అధికారులకు ఫిర్యాదు చేసినా వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. అలాంటి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టడం, వారి టెండర్లను క్యాన్సిల్ చేయడం, ఉన్న పనుల్లో నాణ్యత లేదని నోటీసులు ఇవ్వడం, భవిష్యత్తులో టెండర్లలో పాల్గొనకుండా అడ్డుకోవడం వంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి. దీంతో చాలామంది కాంట్రాక్టర్లు భయంతో నోరు మెదపడం లేదు.

**ఉన్నతాధికారుల మౌనం వెనుక మతలబేంటి?**
ఇంత జరుగుతున్నా సింగరేణి ఉన్నతాధికారులు, విజిలెన్స్ విభాగం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ఈ మామూళ్ల పర్వం కొనసాగుతుండటం వల్లే ఎవరూ పట్టించుకోవడం లేదా? ఇందులో పై స్థాయి అధికారుల వాటా కూడా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
సింగరేణి సంస్థ ప్రస్తుతం ఆర్థికంగా కొంత ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ఇలాంటి అవినీతి సంస్థ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పనుల నాణ్యత దెబ్బతినడం, కాంట్రాక్టర్లు నష్టపోయి పారిపోవడం, కార్మికులకు జీతాలు రాకపోవడం వంటి పరిణామాలు చివరకు బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం చూపుతాయని హెచ్చరిస్తున్నారు.

**కాంట్రాక్టర్ల డిమాండ్..**
ఇప్పటికైనా సింగరేణి చైర్మన్, డైరెక్టర్లు, రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని టెండర్లు, అగ్రిమెంట్లు, బిల్లుల ప్రక్రియ మొత్తాన్ని ఆన్ లైన్ లో పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి ఫైల్ ఎక్కడ పెండింగ్ ఉందో తెలిసేలా ట్రాకింగ్ సిస్టమ్ పెట్టాలని, కమీషన్ అడిగే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే సింగరేణి సంపద కొందరి జేబుల్లోకే వెళుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి దీనిపైన సింగరేణి అధికారులు ఎలా స్పందిస్తారో

# ఘనంగా గాంధీ జయంతి

### ఇండ్లు, గుడులు, బడుల వద్ద మద్యం దుకాణాలపై నిరసన

**చర్చ :- దమ్మపేట.**దమ్మపేట మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్లో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ ప్రతినిధులు సైతం పుష్పాంజలి ఘటించారు.
ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి, సహనం వంటి విలువలను దేశానికి చాటిచెప్పారని అన్నారు. గాంధీజీ ఆశయాలైన గ్రామ స్వరాజ్యం, స్వావలంబన, స్వచ్ఛత, మద్యపాన నిషేధం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం దమ్మపేటలో ఇండ్లు,





పాఠశాలలు, ఆలయాల సమీపంలో కొనసాగుతున్న మద్యం దుకాణాలపై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మద్యం దుకాణాల కారణంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కూలీలు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు, ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.
ఈ మేరకు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇళ్ల మధ్య, గుడులు, బడుల సమీపంలోని మద్యం దుకాణాలను తొలగించాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దారా యుగంధర్, మాజీ ఉప ఎంపీపీ మల్లిఖార్జునరావు, గ్రామ పెద్దలు అత్యం వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పసుమర్తి రామభద్రం, పట్టణ అధ్యక్షుడు అత్తులూరి సతీష్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, గోళ్ల భవాని కృష్ణ యాదవ్, దాసరోజు రామారావు తదితరులు పాల్గొన్నారు

## కుమారస్వామి ఫోటోలతో రాజకీయం చేయడం సిగ్గుచేటు!

### ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి చిట్టీమల్ల సమ్మయ్య సూటి ప్రశ్న...

**ములుగు బ్యూరో, అక్టోబర్ 2 (చర్చ న్యూస్):** అమరుడైన జిల్లా నాయకుడు నల్లెల కుమారస్వామి ఫోటోలు పెట్టుకుని, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుని రాజకీయం చేయడం కాంగ్రెస్ పార్టీకి తగదని బీఆర్ఎస్ నాయకుడు చిట్టీమల్ల సమ్మయ్య విమర్శించారు. ములుగులో పెద్ద దిక్కుగా ఉన్న నల్లెల కుమారస్వామికి కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న గౌరవం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు.
కుమారస్వామి జీవించి ఉన్న సమయంలో ఆయన రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవాలని ప్రయత్నించి, ఆయన మరణించిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకుని మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను నమ్మించి, వారిని మున్సిపల్ చైర్మన్ చేస్తామని చెప్పి చివరకు టీడీపీకి చెందిన వ్యక్తికి మున్సిపల్ చైర్మన్ పదవి కట్టబెట్టడం ద్వారా ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆరోపించారు.
అలాగే కళ్యాణలక్ష్మి పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఆయన ప్రశ్నించారు. పేద ఆడబిడ్డలకు ఉపయోగపడే పథకాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తూ, అదనంగా తులం బంగారం ఇవ్వాల్సి వస్తుందని చెప్పడం రాజకీయ నాటకంలో




భాగమేనని విమర్శించారు. ఒకవైపు కళ్యాణలక్ష్మి పథకంపై విమర్శలు చేస్తూ, మరోవైపు అమరుడైన కుమారస్వామి ఫోటోలను ఉపయోగించుకుని రాజకీయాలు చేయడం సరికాదన్నారు.నల్లెల కుమారస్వామికి, ఆయన కుటుంబానికి ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని చిట్టీమల్ల సమ్మయ్య ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అన్యాయం చేస్తూ, వెనుక నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు రాజకీయాలను నడిపిస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం కింద రూ.లక్షతో పాటు తులం బంగారం అందించే విషయంలో స్పష్టత ఇవ్వాలని, పేద ఆడబిడ్డల పట్ల ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ములుగు జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలను గమనిస్తున్నారని, అసలైన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు పార్టీలో ఎలాంటి ప్రాధాన్యత ఇస్తున్నారో కుమారస్వామి కుటుంబం పరిస్థితిని చూస్తే అర్థమవుతుందని అన్నారు. జిల్లాలోని పలు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పరిస్థితిపై ఆ పార్టీ నాయకత్వం ఆలోచించుకోవాలని సూచించారు.
ఫోటోలకు దండలు వేసి, ఫ్లెక్సీలకు నమస్కారాలు చేస్తే గౌరవం ఇచ్చినట్లు కాదని, బ్రతికున్న నాయకుడిని అవమానించి, ఆయన మరణానంతరం ఆయన పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూడడం సరైన రాజకీయ విధానం కాదని చిట్టీమల్ల సమ్మయ్య అన్నారు. ములుగు ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, తగిన సమయంలో సమాధానం చెబుతారని హెచ్చరించారు.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**చర్చ:- హుస్నాబాద్:** పట్టణంలో శుక్రవారం రోజున మున్సిపల్ కమిషనర్. టి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కమిషనర్ మల్లికార్జున్ చైర్ పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం మున్సిపల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా మున్సిపల్ పట్టణ పరిశుభ్రత విధుల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న ఐదుగురు మున్సిపల్ కార్మికులను ఎంపిక చేసి శాలువాలతో సన్మానించి వారికి నిత్యవసర సరుకులు అందజేయడంతో పాటు మిగతా కార్మికులకు కూడా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కమిషనర్ టి. మల్లికార్జున్ మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతలో మున్సిపల్ కార్మికుల సేవలు కీలకమన్నారు ప్రతి ఏడాది గాంధీ జయంతి సందర్భంగా కార్మికులను సత్కరించి ప్రోత్సహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మ. కౌన్సిలర్ బూర్గులత పిల్లి తిరుపతి బొలిశెట్టి రాజు భూక్య సంపత్ నాయక్ సౌల మంజుల పూదరి వరప్రసాద్ కేశవ వేణి రమేష్ బుల్లి శ్రీనివాస్ వాళ్ళ సుప్రజ గోదపాక రవీందర్ వైద్యం కిరణ్ బత్తుల స్వరూప. గోపగోని శోభన్ గౌడ్. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీ ఆశయాలే సమాజానికి స్ఫూర్తి

### శాంతియుత, స్వచ్ఛమైన సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం: ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి...





**సత్తుపల్లి ఆర్సి / అక్టోబర్ 2 / నేటి చర్చ** జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా పెనుబల్లి మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి గాంధీజీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి మార్గాల్లో గాంధీజీ చూపిన బాట నేటికీ సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని శాంతియుత, స్వచ్ఛమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు గాంధీజీ చేసిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# 15వ బెటాలియన్ లో ఘనంగా గాంధీజీ జయంతి వేడుక





**సత్తుపల్లి ఆర్ సి / అక్టోబర్ 2/ నేటి చర్చ** 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ బి.గంగారం, సత్తుపల్లి నందు జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ ఎన్.పెద్దబాబు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతావనికి స్వాతంత్రం సాధించిపెట్టిన వారిలో గాంధీజీ ప్రముఖుడని ఆయనను దేశ ప్రజలు జాతిపిత అని, మహాత్ముడని గౌరవిస్తారని పేర్కొన్నారు. గాంధీజీ సత్యము, అహింసా అనేవి ఆయన నమ్మిన సిద్ధాంతాలని,సహాయనిరాకరణ, సత్యాగ్రహము ఆయన ఆయుధాలని వివరించారు. ప్రతిఒక్కరు మహాత్మా గాంధీజీ మార్గము లో నడవాలని పిలుపునిచ్చారు.అటువంటి మహనీయుని ఆశయ సాధనకై మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికిఅదనపదలాధిపతి ఎ. అంజయ్య సహాయ దళాధిపతి బి. వినాయక రావు,ఆఫీసర్లు, కానిస్టేబుల్ ఆఫీసర్లు పాల్గొనినివాళులుఅర్పించినారు.

# గాంధీజీ ఆశయాల సాధనకు కృషి చేయాలి






### సత్యం, అహింస, శాంతి మార్గాలు సమాజానికి స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి..

**సత్తుపల్లి ఆర్సి / అక్టోబర్ 2 / నేటి చర్చ** జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయం మెయిన్ రోడ్డులో నిర్వహించిన కార్యక్రమాల్లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పాల్గొని గాంధీజీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి మార్గాల్లో మహాత్మా గాంధీజీ చూపిన బాట నేటికీ సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా శాంతియుత, స్వచ్ఛమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ దేశానికి చేసిన సేవలను, ఆయన సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం, కమల్ పాషా, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు బొంతు వేణు, సుమలత, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొల్లారం ఆయుధాల చోరీ కేసు.. వెలుగులోకి సంచలన విషయాలు



**హైదరాబాద్:** మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 10 రోజుల కస్టడీలో మల్లేశ్ నుంచి పోలీసులు కీలక వివరాలు రాబట్టారు. మల్లేశ్?కు కోల్?కతాకు చెందిన ఆయుధ వ్యాపారితో సంబంధాలు ఉన్నాయని, ఆయుధాలు అతనికే అమ్మేందుకు ప్రయత్నించా డన్న విషయం బయటపడింది. 2009లో ఆర్మీలో చేరిన మల్లేశ్‌కు ఆయుధాలపై ప్రత్యేక శిక్షణ పొందాడు. మల్లేశ్? ఏ కంటోన్మెంట్‌లో చేసినా ఆయుధాగారం బాధ్యతలే చేపట్టాడు. విధుల్లో నిర్లక్ష్యంతో పలుమార్లు మల్లేశ్‌పై క్రమశిక్షణ చర్యలు చేపట్టారు. మూడేళ్ల సర్వీస్ అవకాశం ఉన్నా తొలగించడంతో మల్లేశ్? కక్ష పెంచుకున్నాడు. 2022లో బీర్బల్ షా అనే వ్యక్తి ద్వారా కోల్‌కతాలో ఆయుధ వ్యాపారి అవల్‌దెయ్ మల్లేశ్‌కు పరిచయమయ్యాడు.ఆయుధాల చోరీ రోజు కెమెరాలపై ఫోమ్?ఆ తర్వాత అవల్ దెయ్ వద్ద రూ.10 వేలకు తుపాకీ కొనుగోలు చేశాడు. కానీ మల్లేశ్? దారి దోపిడీ యత్నం విఫలమై తుపాకీని స్వగ్రామంలో దాచారు. 2007లోనే అబ్రాబాద్, అచ్చంపేటలో ఇళ్ల చోరీల కేసుల్లో నిందితుడిగా మల్లేశ్‌ని గుర్తించారు. 2025లో ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆర్మీ ఆయుధాల చోరీకి మళ్లీ తొలి ప్రణాళిక వేశారు. వెబ్‌సిరీస్‌లు, బ్యాంకు, బంగారు దుకాణాల దోపిడీ వీడియోలతో ప్రేరణ పొందారు.

# దానం ఎన్నిక రద్దయితే.. ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా నన్నే ప్రకటించాలి





**హైదరాబాద్:** ఖైరతాబాద్ ఉపఎన్నికపై ఉత్కంఠ కొనసాగుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ గెలుపును సవాల్ చేస్తూ కాంగ్రెస్ నేత విజయారెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో పిటిషన్‌పై తుది తీర్పు వచ్చే వరకు ఉపఎన్నిక నిర్వహించవద్దని ఆమె హైకోర్టును కోరారు. తాజాగా మీడియాతో మాట్లాడిన విజయారెడ్డి.. ఈ కేసుపై తనకు పూర్తి నమ్మకం ఉందని చెప్పారు.దానం నాగేందర్ ఎన్నికను సవాల్ చేస్తూ తాను ఎన్నికల పిటిషన్ వేశానని విజయారెడ్డి తెలిపారు. తన వాదనలను కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని నమ్ముతున్నానన్నారు. దానం నాగేందర్ ఎన్నిక చెల్లదని కోర్టు తేల్చితే.. తనను ఎమ్మెల్యేగా ప్రకటించే అవకాశం ఉందని ఆమె వ్యాఖ్యానించారు.ఎన్నికల పిటిషన్ తేలకముందే ఉపఎన్నిక నిర్వహించే అవకాశంపై కూడా విజయారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఒకవేళ తన పిటిషన్‌ను పక్కన పెట్టి ఉపఎన్నికకు వెళ్లే ప్రయత్నం జరిగితే.. దానికి గల కారణాలపై మళ్లీ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని చెప్పారు.ఇదిలా ఉంటే ఖైరతాబాద్ స్థానానికి ఉపఎన్నిక నిర్వహణపై ఈసీ తాజాగా హైకోర్టుకు తన వైఖరిని స్పష్టం చేసింది. విజయారెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ తేలే వరకు ఉపఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వబోమని ఈసీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై అధికారిక అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 6కి వాయిదా వేసింది.ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ అనర్హతకు గురికావడంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఆయన అనర్హతపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. దీంతో ఉపఎన్నికకు మార్గం ఏర్పడింది. అయితే విజయారెడ్డి ఎన్నికల పిటిషన్ కారణంగా ఇప్పుడు ఉపఎన్నిక వ్యవహారం మళ్లీ న్యాయపరమైన చిక్కుల్లో పడింది. ఉపఎన్నిక జరిగితే కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి ఉందని విజయారెడ్డి అన్నారు.

# కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ.. రేవంత్‌కు చెమటలు పట్టిస్తాం



**హైదరాబాద్, అక్టోబర్ 2:** బీఆర్ఎస్ సభతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెమటలు పట్టిస్తామని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.(శుక్రవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. త్వరలోనే కొడంగల్‌లో బీఆర్ఎస్ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడైనా పర్యటించవచ్చని.. సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం లేదన్నారు. సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా అని ప్రశ్నించారు. రేవంత్.. సిద్దిపేటలో కూడా సభ పెడతానంటున్నారని అన్నారు. సిద్దిపేట సభ తర్వాత కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ ఉంటుందని ప్రకటించారు. సిరిసిల్ల సభతో రేవంత్‌కు వచ్చిన మైలేజ్ కంటే నష్టమే ఎక్కువన్నారు.తాము కొడంగల్‌లో పెట్టే సభతో ముఖ్యమంత్రికి చెమటలు పడతాయని తలసాని అన్నారు. ఖైరతాబాద్ బైపోల్స్‌లో వంద శాతం బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలు మారటంతో దానం నాగేందర్‌పై ఖైరతాబాద్ ఓటర్లు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకోని వారు కూడా బైపోల్స్‌లో కసితో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్, కంటోన్మెంట్ ఉపఎన్నిక పరిస్థితి వేరని చెప్పుకొచ్చారు. డబ్బులు ఇచ్చినా ఓటర్లు కాంగ్రెస్‌కు ఓటు వేయరన్నారు. 'అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసేంత సీన్ మేము ఏం చేశాం? బయట జరిగిన గొడవకు స్పీకర్‌కు ఏం సంబంధం' అని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

# బీజేపీలో గూటికి సీరియల్ ఆర్టిస్టులు.. ఆహ్వానించిన టీబీజేపీ చీఫ్



**హైదరాబాద్, అక్టోబర్ 2:** నగరంలోని బీజేపీ కార్యాలయంలో పలువురు సీరియల్ ఆర్టిస్టులు కాషాయం తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.. టీవీ ఆర్టిస్ట్ వేములపల్లి స్వర్ణలత సహా పలువురు సీరియల్ ఆర్టిస్టులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అక్రమ సంపాదనల విషయంలో ఒకదానిపై ఒకటి ఆరోపణలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు సంపాదించుకోవడం కాదు.. అసలు ప్రజలేం సంపాదించుకున్నారో ఎప్పుడైనా చెప్పారా.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో బీఆర్ఎస్ అవినీతి చిట్టా బయట పెడతామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా.. ఒక్కరినైనా జైలుకు పంపలేదు. అవినీతికి పాల్పడడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ప్రీమియం కట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది. తమ సమస్యను పరిష్కరించాలని గాంధీ భవన్ వద్ద ధర్నా చేస్తున్న టీచర్లను అరెస్ట్ చేసింది. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతులను పట్టించుకోవాలి. బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరుతో ప్రజలు విసిగిపోయారు. రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ పార్టీగా అవతరిస్తోంది' అని అన్నారు.

# రాష్ట్రంలో ఆటో ఛార్జీలు పెంపు - కనీస ఛార్జి రూ.30, ఆపై కిలోమీటర్‌కు రూ.14



: తెలంగాణలో ఆటో ఛార్జీలు పెంచుతూ రవాణాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. 1.6 కి.మీ. వరకు ఆటో కనీస ఛార్జ్ రూ.30 గా ఉండనుంది. కనీస ఛార్జ్ తర్వాత ప్రతి కిలోమీటర్‌కు రూ.14 వసూలు చేయనున్నారు. ప్రతి నిమిషానికి ఆటో డిటెన్షన్ ఛార్జీలు 75 పైసలుగా నిర్ణయించారు. రాత్రి 11 నుంచి తెల్లవారుజామున 5 వరకు ఒకటిన్నర శాతం అదనపు ఛార్జీలు వసూలు చేసేందుకు అనుమతి ఇచ్చారు. మూడు నెలల్లోపు డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.అసలేం జరిగిందంటేఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్? చేస్తూ, ఆగస్టు 23 నుంచి బంద్? చేయాలని రాష్ట్ర ఆటో, యాప్? ఆధారిత రవాణా సంఘాల జాయింట్? యాక్షన్? కమిటీ గతంలో వెల్లడించింది. దీంతో ఆగస్టు 22వ తేదీన కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపింది. ప్రభుత్వం తరఫున రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్?, అధికారులు చర్చల్లో పాల్గొన్నారు. ఆటో కార్మికుల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఆర్టీసీ ఎలక్ట్రిక్? ఆటోలను కొనుగోలు చేయనుందనే వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. మంత్రి హామీతో బంద్? విరమించిన కార్మికులు, వారి ప్రతిపాదనలను రవాణా శాఖకు పంపారు. దీనిపై ఏర్పాటైన అధికారుల కమిటీ ఛార్జీల పెంపుపై సెప్టెంబర్? నెలలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. తాజాగా ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలపగా, రవాణా శాఖ ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణలో ఈవీ ఆటో పథకం - రూ.200 కోట్లు కేటాయిస్తున్న ప్రభుత్వం - లబ్ధిదారులకు రూ.1.50 లక్షల సబ్సిడీ

# అయోధ్య రామాలయ ఉద్యోగులందరికీ వందశాతం పోలీస్ వెరిఫికేషన్

**అయోధ్య :** అయోధ్య రామాలయ విరాళాల చోరీ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ నేపథ్యంలో ఆలయ సిబ్బందికి సంబంధించి 'శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్' కీలక నిర్ణయం తీసుకుంది. ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగులందరి వివరాలను నూటికి నూరు శాతం ధ్రువీకరించాలని నిర్ణయించింది. ధ్రువీకరణలో భాగంగా పోలీస్? వెరిఫికేషన్, ప్రవర్తనా నియమావళి, కుటుంబానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సిబ్బంది సమర్పించాల్సి ఉంటుంది. ఆలయ భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేయడంలో భాగంగా ఈ చర్య తీసుకుంటున్నట్లు ట్రస్ట్ వర్గాలు పేర్కొన్నాయి. రామాలయంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించే పనిలో ట్రస్ట్ వర్గాలు నిమగ్నమయ్యాయి. ఇందులో ఉద్యోగితో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువుల పూర్తి వివరాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. అంతేకాకుండా, స్థానిక పోలీస్ శాఖ జారీ చేసే క్యారెక్టర్ సర్టిఫికేట్‌ను ప్రతి ఒక్కరూ సమర్పించడం అనివార్యం. ఆలయ పవిత్రతను, భద్రతను కాపాడటానికి ఈ స్థాయిలో పరిశీలన అవసరమని ట్రస్ట్ భావిస్తోంది. అయోధ్య ఆలయ నూతన ముఖ్య కార్యనిర్వాహక అధికారి



సీఈఓగా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా నియమితులైన తర్వాత అడ్మినిస్ట్రేషన్ విభాగంలో భారీ ప్రక్షాళన చేపట్టారు. అందులో భాగంగా గతంలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తో పాటు ట్రస్ట్ సభ్యులు అనిల్ మిశ్రా, గోపాల్ రావులను ఆ బాధ్యతల నుంచి తప్పించారు. అయితే, ట్రస్ట్ తీసుకునే ఏ నిర్ణయమైన ఆలయంతో సంబంధం ఉన్న వారందరికీ ఆమోదయోగ్యంగానే ఉంటాయని ట్రస్ట్ సభ్యుడు దినేంద్ర దాస్ గురువారం తెలిపారు. భక్తుల సౌకర్యాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆలయంలో పూజా కార్యక్రమాలు, విరాళాల సేకరణ, భక్తుల దర్శనాలు ఎప్పటిలాగే సాఫీగా సాగుతున్నాయని తెలిపారు.కాగా, ఈ ఏడాది జూన్ నెలలో రామాలయంలో కానుకల చోరీ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఇప్పటికే ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వారంతా జైలులో ఉన్నారు. ఈ విచారణకు సంబంధించి ఏకంగా 70, 000 పేజీల భారీ ఛార్జ్?షీట్?ను పోలీసులు ఇటీవల కోర్టు ముందు సమర్పించారు.

# దక్షిణాఫ్రికాలో వరుస కాల్పులు.. 27 మంది దుర్మరణం




దక్షిణాఫ్రికాలో వరుస కాల్పుల ఘటనలు కలకలం రేపాయి. జోహన్నెస్‌బర్గ్, కేప్‌టౌన్ సమీపంలోని రెండు టౌన్‌షిప్‌లలో జరిగిన వేర్వేరు కాల్పుల్లో 27 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 26 మంది గాయపడ్డారు. జోహన్నెస్‌బర్గ్‌లోని గౌటెంగ్ ప్రావిన్సులో శనివారం రాత్రి ఓ టావెర్న్ వద్ద కాల్పులు జరిగాయి. పోలీసుల కథనం ప్రకారం.. పలువురు అనుమానితులు ఏకే-47 రైఫిళ్లు, పిస్టళ్లతో తొలుత బయటున్న వారిపై కాల్పులు జరిపి.. ఆ తర్వాత లోపలికి ప్రవేశించి కాల్పులు కొనసాగించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో నలుగురు మహిళలు సహా మొత్తం 17 మంది మృతిచెందారు. సుమారు 15 మందికి గాయాలయ్యాయి. దాడి అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. అయితే.. ఈ ఘటనకు సంబంధించిన కారణాలు ఏమిటనేది ఇంకా తెలియరాలేదు.వ ఎరోవైపు.. కేప్‌టౌన్ సమీపంలోని లాండ్‌వేల్‌లో నేడు(ఆదివారం) తెల్లవారుజామున జరిగిన మరో కాల్పుల ఘటనలో 10 మంది అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటనలో సుమారు 11 మంది క్షతగాత్రులయ్యారు. ఈ ఘటనకు పాల్పడిన నిందితులెవరనే వివరాలేమీ తెలియరాలేదు. అయితే.. ఈ రెండు ఘటనలకు సంబంధించిన నిందితుల కోసం పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టినట్టు తెలుస్తోంది

# బిహార్ జముయిలో బాలికపై వేధింపుల ఘటన.. ఎన్‌కౌంటర్‌లో నిందితుడికి గాయాలు

**బిహార్:** బిహార్‌లోని జముయిలో బాలికపై కొందరు దుండగులు వేధింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. ఈ ఘటనలో కీలక నిందితుడు ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డాడు. నందన్ యాదవ్ అనే ప్రధాన నిందితుడి కాలుపై పోలీసులు కాల్పులు జరపగా.. అతడు గాయపడ్డాడు. సెప్టెంబర్ 19న బిహార్‌లోని జముయిలో ఒక బాలుడు, బాలిక రాత్రి పూట కోచింగ్ నుంచి తిరిగి వస్తున్నారు.
అయితే, వీరిని కొందరు యువకులు అడ్డుకున్నారు. ఇద్దరిపై వేధింపులకు పాల్పడ్డారు. ముఖ్యంగా బాలికతో అసభ్యంగా ప్రవర్తించారు. లైంగిక దాడికి దిగారు. ఈ ఘటనలో బాలికపై దాడిని ఆ వ్యక్తి అడ్డుకునేందుకు ప్రయత్నించగా.. అతడిపై కూడా దాడి చేశారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో పోలీసులు స్పందించారు. అయితే, బాధితుల నుంచి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు. వీడియో వైరల్‌గా మారిన తర్వాత



నిందితులపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏడుగురిని నిందితులుగా గుర్తించారు. వీరిలో ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ కోసం పోలీసులు సిట్ (ప్రత్యేక విచారణ బృందం) ఏర్పాటు చేశారు.ఈ ఘటనకు పాల్పడిన వారిలో నందన్ యాదవ్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఘటన జరిగినప్పటి నుంచి అతడు పరారీలో ఉన్నాడు. అతడి కోసం పోలీసులు వెతుకుతుండగా ఒక చోట అతడు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. నందన్ యాదవ్‌కు ఇతర అక్రమ వ్యాపారులు కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మిగతా నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# 'ఆ టైమ్?లో హనుమాన్ చాలీసా చదివాను- ఆయనే కాపాడాడు'- మోదీతో పైలట్ మచ్చర్

**న్యూ ఢిల్లీ :** ఫ్లైదుబాయ్ విమాన ఘటనలో ప్రాణాలకు తెగించి పోరాడిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కోపైలట్ తనపై కత్తితో దాడి చేసినప్పుడు ఆయన చూపిన ధైర్యసాహసాల గురించి ప్రధాని మోదీకి వివరించినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రమాద సమయంలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, సంయమనాన్ని మోదీ ప్రశంసించారు. ప్రాణాలను పణంగా పెట్టి ఇతరులను కాపాడేందుకు భారతీయులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని పేర్కొన్నారు. "కీలక సమయంలో మీరు(స్మిత్) తీసుకున్న నిర్ణయం ఎన్నో ప్రాణాలను కాపాడింది. అంతేకాదు, ఈ ఘటనతో భారతీయులంటే ప్రాణాలు తీసేవాళ్లు కాదు, ప్రాణాలు కాపాడేవాళ్లు అని దేశమంతా



గర్వంగా చెప్పుకోవచ్చు. ముఖ్యంగా 140 కోట్ల మంది భారత ప్రజల గౌరవాన్ని పెంచారు. అందుకు నేను ఎంతో గర్విస్తున్నా. కో పైలట్ జరిపిన దాడిలో నెత్తురోడుతున్నా సరే తోటి ప్రయాణికులు ప్రాణాలను రక్షించేందుకు మీరు ఎంతో సాహసం చేశారు. అహింస అంటే ఏంటో ప్రపంచానికి తెలియజేశారు. మీ బాగోగులు చూసుకున్నందుకు సౌదీ, యూఏఈ ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నా. మీకు అవసరమైనప్పుడు కేవలం ఒక ఫోన్ కాల్ దూరంలోనే ఉంటా. మీరు త్వరగా కోలుకోవాలని దేశమంతా ప్రార్థిస్తోంది'మరోవైపు, విమాన ప్రమాద ఘటన గురించి ప్రధాని మోదీకివివరిస్తూ కెప్టెన్ స్మిత్ భావోద్వేగానికి లోనయ్యారు. "నేను గత 11 ఏళ్లుగా కెప్టెన్‌గా పనిచేస్తున్నా. విమానంలో ఏం జరుగుతుందో కళ్లు మూసుకుని కూడా తెలుసుకోగలను. అయితే, ప్రమాద సమయంలో తీవ్ర గాయాల కారణంగా విమానంలో నేను కింద పడిపోయినప్పుడు, విమానం వేగంగా కిందికి పడిపోతోందని గ్రహించాను. అవే చివరి క్షణాలు అని నాకు గ్రహించా. ఏదైనా చేయకపోతే ముప్పు తప్పదని నాకు అర్థమైంది. అప్పటికే తీవ్రంగా గాయపడినా లేచి ఏదో ఒకటి చేయాలని నాకు నేను ధైర్యం చెప్పుకున్నా. సాధారణంగా నేను ఎప్పుడైనా ఇబ్బందుల్లో ఉంటే హనుమాన్ చాలీసా పఠిస్తాను. ఆ సమయంలో కూడా అదే చేశా. ఆ దేవుడే నన్ను కాపాడాడని నేను నమ్ముతున్నా. వెంటనే తేరుకుని కాక్?పిట్? తలుపు తెరిచాను. మిగతా వారు లోపలికి వచ్చి ఈ ప్రమాదాన్ని తప్పించడంలో ఎంతో సాయపడ్డారు. ఆ తర్వాత అంతా సర్దుకుంది. ఆ తర్వాత అక్కడి వైద్యులు నాకు చికిత్స అందించారు. మీరు(ప్రధాని) నన్ను ప్రోత్సహిస్తున్న తీరుపట్ల నాకు ఎంతో గర్వంగా ఉంది. మీరే నాకు ఆదర్శం. అలాంటి విషయాలు మాట్లాడటం నాకు ఇష్టం లేదు. మీరు కూడా త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోండి. ఇప్పుడు దేశం మొత్తం మీకు తోడుగా ఉంది. నేను మిమ్మల్ని ఎక్కువ ఇబ్బంది పెట్టాలనుకోవడం లేదు.

# హెచ్-1బీ వీసా విధానంలో భారీ మార్పులు- 365 రోజుల్లో అంతా మారిపోవచ్చంటున్న ట్రంప్ సర్కార్

**అమెరికా:** అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న విదేశీయులకు కీలకమైన హెచ్-1బీ వీసా విధానంలో రానున్న రోజుల్లో భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఆ వీసాలపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు మొదలుపెట్టింది. విదేశీ కార్మికుల నియామకాల్లో మోసం, నిబంధనల ఉల్లంఘన, ఉద్యోగుల దోపిడీ వంటి అంశాలపై దర్యాప్తు వేగం పెంచింది. ఈ నేపథ్యంలో మరో 365 రోజుల్లో విదేశీ కార్మికుల వీసా కార్యక్రమం ఇప్పుడున్న విధంగా ఉండకపోవచ్చని అమెరికా కార్మికశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆంటోనీ డీఎస్పోసిటో వ్యాఖ్యానించారు. అమెరికా యూ ట్యూబర్ బెన్నీ జాన్సన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో డీఎస్పోసిటో ఈ వ్యాఖ్యలు చేశారు. విదేశీ కార్మికుల వీసా వ్యవస్థలో జరుగుతున్న అక్రమా లపై ప్రభుత్వం ఆధారాలు సేకరిస్తోందని తెలిపారు. ఇది



కేవలం పత్రాల పరిశీలనకు సంబంధించిన విషయం కాదని, వాస్తవంగా జరుగుతున్న వ్యవహారాలపై దర్యాప్తు చేస్తున్నా మని చెప్పారు. ప్రజలకు ఈ వ్యవస్థలో ఏం జరుగుతోందో స్పష్టంగా తెలియజేసేలా ఆధారాలను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. 365 రోజుల్లో మార్పులు?ఇప్పటి నుంచి 365 రోజుల్లో విదేశీ కార్మికుల వీసా కార్యక్రమం పూర్తిగా భిన్నంగా కనిపించవచ్చని డీఎస్పోసిటో పేర్కొన్నారు. అయితే హెచ్-1బీ కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేస్తామని ఆయన ప్రకటించలేదు. దర్యాప్తులు, కంపెనీలపై చర్యలు, విధానపర మైన మార్పులు రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందనే సంకేతాలు మాత్రం ఇచ్చారు. హెచ్-1బీ వీసా వ్యవస్థలో మోసాలకు పాల్పడుతున్నారని అనుమానిస్తున్న సంస్థలు, విధానాలపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అవసరమైన ఆధారాలను సేకరించి తదుపరి చర్యలకు వెళ్లేలా దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పోసిటో తెలిపారుడజన్ల కొద్దీ సమన్లు- సెర్చ్ వారెంట్లుఅమెరికా కార్మికశాఖలోని ఆఫీస్ ఆఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఇప్పటికే దేశవ్యాప్తంగా దర్యాప్తు చేపట్టింది. విదేశీ కార్మికుల వీసా కార్యక్రమాల్లో మోసం, ఉద్యోగుల దోపిడీ, మానవ అక్రమ రవాణా వంటి ఆరోపణలను పరిశీలిస్తోంది. ఈ దర్యాప్తులో భాగంగా డజన్ల కొద్దీ సమన్లు జారీ చేసినట్లు కార్మికశాఖ గతంలో వెల్లడించింది. కొన్ని చోట్ల సెర్చ్ వారెంట్లతో తనిఖీలు కూడా చేపట్టింది. దర్యాప్తు పూర్తయ్యే వరకు కొన్ని కంపెనీలకు సంబంధించిన వీసా దరఖాస్తులపై కూడా చర్యలు తీసుకుంది. కాగ్నిజెంట్, క్లౌడ్‌ఎరా వంటి కంపెనీలకు సంబంధించిన వీసా దరఖాస్తులను క్రిమినల్ దర్యాప్తు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో సస్పెండ్ చేసినట్లు కార్మికశాఖ తెలిపింది. విదేశీ కార్మికుల వీసా కార్యక్రమాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు అనుమానం ఉన్న సంస్థలపై దర్యాప్తు కొనసాగుతుందని డీఎస్పోసిటో స్పష్టం చేశారు.

# హర్మూజ్ జలసంధిలో మళ్లి ఉద్రిక్తతలు.. గ్యాస్ ట్యాంకర్‌పై దాడి..!

ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్న ఒక ఎల్‌పీజీ ట్యాంకర్ పై గుర్తుతెలియని వస్తువులతో దాడి జరిగింది. ఈ ఘటనలో ట్యాంకర్‌ను కొన్ని శిథిలాలు తాకినట్లు యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. సోమవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి ట్యాంకర్ మాస్టర్ ( నుంచి సమాచారం కొంత ఆలస్యంగా అందింది.అయితే ఈ దాడిలో సిబ్బందికి ఎలాంటి ప్రాణహాని జరగలేదని పర్యావరణానికి కూడా ఎటువంటి నష్టం వాటిల్లలేదని యూకేఎంటీవో స్పష్టంచేసింది. ప్రస్తుతం ఆ ట్యాంకర్ సురక్షితంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ తదుపరి పోర్టుకు చేరుకుంటోందని అధికారులు తెలిపారు. అదేరోజున మరో ట్యాంకర్‌పై కూడా ఇటువంటి దాడి జరిగినట్లు యూకేఎంటీవో పేర్కొన్నది. ఆ ఘటనలో ఇద్దరు సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.యితే ఆ నౌకకు ఎటువంటి తీవ్రనష్టం జరగలేదని, అది తన ప్రయాణాన్ని యథావిధిగా కొనసాగిస్తోందని అధికారులు వెల్లడించారు. వరుస దాడుల నేపథ్యంలో హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని యూకేఎంటీవో సూచించింది. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరింది.



# తీవ్ర రూపం దాల్చిన పంజాబ్ ఎల్‌పీయూ విద్యార్థుల నిరసనలు

**పంజాబ్:** పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో విద్యార్థుల నిరసనలు తీవ్ర రూపం దాల్చాయి. ఆ యూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిందని, ఆపై ఆమె ఆత్మహత్య చేసుకుందన్న వదంతులు వ్యాపించగా.. విద్యార్థులు నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనల్లో భాగంగా ఆదివారం ఉదయం క్యాంపస్‌లో ఉన్న భారత వైమానిక దళానికి చెందిన మిగ్-23యూఎమ్‌పైకి ఓ విద్యార్థి ఎక్కారు. మరో పదిమంది విద్యార్థులు మిలిటరీ ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన తెలియజేశారు.క్యాంపస్‌లో నినాదాలు చేస్తూ విద్యార్థులు ఆందోళనలు నిర్వహించారు. కొందరు కిటికీలు, ఇతర సామగ్రిని ధ్వంసం చేశారు. అక్కడక్కడ యూనివర్సిటీ భవనాలకు నిప్పంటించారు. అలాగే వారు సమీపంలో ఉన్న జలంధర్-ఫగ్వారా నేషనల్ హైవేను దిగ్బంధించి రాకపోకలకు అంతరాయం కలిగించారు.వ్ఫుషనల్ యూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిందని, దీంతో ఆమె ఆత్మహత్య చేసుకుందని శనివారం రాత్రి సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించాయి. దీంతో విద్యార్థులు నిరసనకు దిగారు. సెప్టెంబర్ 24న యూనివర్సిటీ హాస్టల్లో ఉన్న ఓ యువతిపై కొందరు దారుణానికి ఒడిగట్టారని వారు ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై పోలీసులు ప్రాథమికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే యూనివర్సిటీ యాజమాన్యం మాత్రం వదంతులను

# ECIచీఫ్‌పై ఈసీ 'అబద్ధాలు' చెప్పింది: కాంగ్రెస్ విమర్శలు

**న్యూ ఢిల్లీ :** ఈసీఐ-నెట్ పోర్టల్ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం అబద్ధాలు చెబుతోందని, ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని ఉల్లంఘిస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ ఉల్లంఘనలకు ఈసీ బాధ్యత వహించాలని డిమాండ్ చేసింది. పారదర్శకత, విశ్వసనీయత పెంచుతామంటూ 2026 జనవరి 22న ఆర్భాటంగా ప్రారంభించిన ఈసీఐ- నెట్ పోర్టల్ చట్టబద్ధతపై కాంగ్రెస్ సందేహాలు వ్యక్తం చేసింది. ఈ పోర్టల్ రాజ్యాంగ నిబంధనలకు లోబడి ఉందో లేదో ధ్రువీకరించేందుకు ఓ కమిటీ వేస్తామని సెప్టెంబర్ 26న ఈసీ ప్రకటించడంపై కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జైరాం రమేశ్? మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్?లోని ఓ పోస్టులో పేర్కొన్నారు.ఎన్నికల సంఘం 2026 జనవరి 22న ఈసీఐ-నెట్‌ను ప్రారంభించింది. ఎన్నికల సంబంధిత సమాచారం, సేవలను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకురావడమే దీని ఉద్దేశమని ఈసీ తెలిపింది. రాజ్యాంగం, ప్రజా ప్రాతినిధ్య చట్టాలు 1950, 1951, ఓటర్ల నమోదు



నిబంధనలు 1960, ఎన్నికల ప్రవర్తనా నియమాలు 1961కి అనుగుణంగా ఈసీఐ-నెట్?ను అభివృద్ధి చేసినట్లు ఈసీ తన ప్రారంభ ప్రకటనలో పేర్కొంది. అయితే ఈ వాదనలపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈసీఐ-నెట్?లో ఓటర్ల జాబితా వ్యవస్థకు ఎలక్టోరల్ రిజిస్ట్రేప్రాప్యతను పరిమితం చేయడం ద్వారా గోవా, బంగాల్ వంటి రాష్ట్రాల్లో ఈఆర్?ఓల నిర్ణయాలను పక్కన పెట్టే పరిస్థితి ఏర్పడిందని జైరాం రమేశ్ ఆరోపించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఈఆర్?ఓలకు చట్టబద్ధమైన అధికారాలు ఉన్నాయని ప్రజా ప్రాతినిధ్య చట్టం, ఓటర్ల నమోదు నిబంధనలు స్పష్టం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ అధికారాలకు విరుద్ధంగా ఈసీఐ-నెట్ లేఖ ప్రస్తావనసీఐ-నెట్?పై ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహారాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సెప్టెంబర్ 24న కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో చట్టబద్ధమైన ప్రక్రియను పాటించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. "చట్టం, రాజ్యాంగాన్ని ఉల్లంఘించినందుకు జవాబుదారీతనం కావాలి" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఇండియా కూటమి, పౌరులు, పలు పౌర సమాజ సంస్థలు ఈ అంశంపై దేశవ్యాప్తంగా నిరసనలకు సిద్ధమవుతున్నాయని ఆయన తెలిపారు.

# సంపాదకీయం

## ఆంక్షలు కాదు.. రక్షణ అవసరం



'చీకటి పడిన తర్వాత బయటకు వెళ్లకండి. నిర్మానుష్య ప్రదేశాల్లో సంచరించకండి. అపరిచితులను కలుసుకోకండి. ఒంటరిగా ప్రయాణించకండి. మీకు నచ్చినట్లు దుస్తులు ధరించకండి. మీ సొంత కళాశాలను విమర్శించకండి. ఆన్‌లైన్ తరగతులకు మారండి. కానీ ఆన్‌లైన్‌లో మీ హక్కులకోసం మాట్లాడడాన్ని ఆపేయండి. మీ భద్రతను కాపాడుకోవడంలో మీరే కొంతవరకు బాధ్యత వహించాలి.' ఇవి మహిళల సాధారణ జీవితంలో ఎదురవుతున్న ఆంక్షలు. ఇన్ని ఆంక్షలు, సూచనలు మహిళలు ఎందుకు పాటించాలి? ఆమె స్వేచ్ఛను పరిమితం చేయడమేనా అసలు రక్షణా? అన్న ప్రశ్నలు ఇప్పుడు సమాజంలో ఎదురవుతున్నాయి. తమ స్వేచ్ఛను నిలదీయడం ఆపివేసి, తమకు రక్షణ కల్పించేలా పరిస్థితులు సరిదిద్దాలని మహిళలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో లైంగిక దాడులు వరుసగా జరగడంతో సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది.2012 లో నిర్భయ సంఘటన తర్వాత కూడా ఇలాంటి అభద్రతా పరిస్థితి మహిళలపట్ల ఎందుకు కొనసాగుతోందని ప్రశ్నించింది. స్వరూప్‌నగర్‌లో బాలికపై లైంగిక దాడి, హత్య, గ్రేటర్ నోయిడా నుంచి ఢిల్లీకి వస్తున్న బస్సులో బాలికపై లైంగిక దాడి, తదితర సంఘటనలు వరుసగా జరుగుతుండడం ఢిల్లీ ప్రభుత్వాన్ని కుదిపేస్తున్నాయి. 2012 నుంచి మహిళల భద్రత విషయంలో పెద్దగా మార్పు ఏమీ జరగలేదనే నిరసన ఢిల్లీ, పంజాబ్ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు పదేపదే వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మాత్రం కొత్త చట్టాలు, విధులు, సిసిటివి కెమెరాలు వంటి చర్యలను చూపిస్తూ మహిళల రక్షణ విషయంలో ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నాయి. విశ్వవిద్యాలయాల యాజమాన్యాలు కూడా ఇదే పాట పాడుతున్నాయి. ఇక్కడ రెండు వర్గాల అనుభవాలు, అవగాహనల మధ్య భారీ అంతరం కనిపిస్తోంది.ఒకవైపు ప్రభుత్వం, సంస్థలు తాము చర్యలు తీసుకుంటున్నామని సర్ది చెబుతుండగా, మరోవైపు యువతులు తమ రోజువారీ అనుభవాల్లో తమకు భద్రత ఏమాత్రం కలగడం లేదని ధ్వజమెత్తుతున్నారు. 2011 12 లో ఉన్నత విద్యలో మహిళల స్థూల నమోదు నిష్పత్తి' (గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో) 19% కాగా, పురుషులది 22 శాతంగా ఉంది, 201718 నాటికి మహిళల స్థూల నమోదు నిష్పత్తి పురుషుల కంటే ఎక్కువగా నమోదైంది. ఆ ఆధిక్యం కొనసాగుతోంది. విద్య, వృత్తి, స్వేచ్ఛ లక్ష్యాల విషయంలో యువతులు చారిత్రకంగా ముందడుగేస్తున్నారు. కానీ వారిని రక్షించాల్సిన సంస్థలు మాత్రం పాతకాలపు ఆలోచనల్లోనే ఉంటున్నాయి. చీకటి పడిన తర్వాత యువతులు బయటకు వెళ్లాలంటే ఎన్నో ఆంక్షలు.మునుపటి తరాలు విద్య, ఉద్యోగాల కోసం ఇలాంటి పరిస్థితులను భరించి ఉండవచ్చు. కానీ అందుకే నేటి విద్యార్థులు కూడా పురుషుల హింసకు పరిష్కారం మహిళల ప్రవర్తనను నియంత్రించడమే అన్న సూచనలను అంగీకరించాల్సిన అవసరం లేదు. దానికి బదులుగా వారు కోరుతున్నది వ్యవస్థలో మార్పు అంటే వీధుల్లో సరైన వెలుతురును ఏర్పాటు చేయడం, సురక్షితమైన రవాణా కల్పించడం, పోలీసింగ్‌ను మెరుగుపర్చడం వంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాత్రి వేళ స్వేచ్ఛగా సంచరించే భద్రతను తిరిగి సాధించుకోవడానికి యువతులు ర్యాలీలు నిర్వహించినప్పుడు, వారి చుట్టూ భారీ సంఖ్యలో పోలీస్ బలగాలు మోహరించి ఉంటాయి. కానీ నిజంగా అత్యవసరంగా మహిళలకు అవసరమైన సమయంలో మాత్రం ఒక్క పోలీస్ కూడా కనిపించకపోవడం వింత.నేరస్థులకు చట్టం పట్ల భయం కలిగించడం ద్వారా మహిళలకు రక్షణ కల్పించవచ్చనే విషయాన్ని పక్కన పెట్టండి. అనేక అధ్యయనాలు ఈ పరిస్థితులన్నీ మన దేశంలో మహిళల జీవన నాణ్యతను పరిమితం చేశాయని నిరూపించాయి. చెన్నైలో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం మధ్యాహ్నం 35 గంటల మధ్య ఎక్కువ మంది మహిళలు ప్రయాణిస్తుండగా, పురుషులు ఎక్కువగా సాయంత్రం 57 గంటల మధ్య ప్రయాణిస్తున్నారు. ముంబైపై జరిగిన మరో అధ్యయనంలో సురక్షితంగా భావించే ఈ నగరంలో కేవలం 31% వీధుల్లోనే తగినంత వెలుతురు ఉంటోంది. ఢిల్లీలో ఒక అధ్యయనం ప్రకారం సురక్షితంగా ప్రయాణించేందుకు మహిళలు తమకు తక్కువ ర్యాంక్ ఉన్న కళాశాలలను కూడా ఎంచుకుంటున్నారు. 'పింక్ ట్యాక్స్' (మహిళల కోసం ఉత్పత్తులు/ సేవలకు అదనంగా వసూలు చేసే ధర) కూడా చాలా విస్తృతంగా ఉంది. మహిళలు దీనికి వ్యతిరేకంగా ఆందోళన లేవదీశారంటే, అది ఎప్పటికైనా జరుగుతుందని ఊహించవచ్చు. భద్రత అనేది కాలేజీ గేటు దగ్గరినే ముగిసిపోకూడదు. ఒక మహిళ రాత్రి 10 గంటలకు తన హాస్టల్ నుంచి బయటకు వెళ్లి, కేఫ్‌కు నడుచుకుంటూ వెళ్లి, స్నేహితులను కలుసుకుని తిరిగి ప్రజా రవాణాలో ఇంటికి వెళ్లగలగాలి, అందుకోసం ఆమె ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఉండకూడదు.తాను ఎందుకు బయటకు వెళ్లిందో లేదా ఎవరితో ఉన్నదో వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి ఉండకూడదు. అప్పుడే ఆమెకు సంపూర్ణ స్వేచ్ఛ, భద్రత లభించినట్టు. నిర్భయ సంఘటన తరువాత ప్రమాదకర ప్రాంతాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించడానికి కమిటీ వేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. చీకటి ప్రాంతాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవడానికి మరోసారి కమిటీ పరిశీలన ఎందుకు? మహిళలకు భద్రత కొరవడిన విషయమై గతంలో గుర్తించిన సమస్యలను పరిష్కరించకుండా కొత్త సర్వేలు, కొత్త నివేదికలు, కొత్త హామీలు ఎందుకు? నిర్భయ సంఘటన జరిగి పద్నాలుగేళ్లయినా అవే ప్రశ్నలు మళ్లీ సుప్రీం కోర్టు ముందుకు రావడం ప్రభుత్వాల పనితీరులో డొల్లతనం బయటపెడుతున్నాయి.

# రేపిస్ట్ జాతి, రేపిస్ట్ సంస్కృతి మనదా?

'అర్ధరాత్రి వేళ కూడా దేశంలో స్త్రీలు నిర్భయంగా రోడ్లపై తిరగగలిగిననాడే ఈ దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు.' – మహాత్మా గాంధీ గత పది రోజులుగా ఢిల్లీ లేడీ శ్రీరామ్ కాలేజీ, గార్గి కాలేజీ, కమల నెహ్రూ కాలేజీ, తదితర కాలేజీల విద్యార్థినులు చేస్తున్న నిరసన ప్రదర్శనలను చూశారా? ఆ అమ్మాయిలు ఏమి అంటున్నారో మీరు విన్నారా? నిజంగా వింటే, వాళ్ళ మాటలు మనకి అర్థమయితే, ఈ దేశం, యావత్ పురుష ప్రపంచం సిగ్గుతో తలదించుకోవాలి. అర్థమయిన వాళ్ళు, ఇంకా మానవులుగా మిగిలిఉన్న మగవాళ్లు అట్లా ఎన్నో ఏళ్ళుగా ప్రశ్నిస్తున్న కోట్లాది మంది స్త్రీలతో గొంతు కలపాల్సిన తరుణం ఇప్పుడు వచ్చింది."వీధులలో నడుస్తున్నప్పుడు నాకు చాలా భయం వేస్తుంది. 12ఏళ్ల పిల్లవాడినుండి, వృద్ధుడి వరకు ఆడవాళ్ళని ఆబగా, ఒక వస్తువులా చూసే మగవాళ్లే అంతటా. వాళ్ల చూపులు, అసభ్య ప్రవర్తన, లైంగిక వేధింపులు చూసినప్పుడు, ఎప్పుడు వాళ్ళు నాపై దాడి చేస్తారో, నన్ను ఏమి చేస్తారో అని భయం వేస్తుంది" అంది 17ఏళ్ల ఒక కాలేజీ అమ్మాయి ఢిల్లీ నిరసనలో. "మా నాన్న అనుక్షణం నేను ఎక్కడ ఉన్నానని ట్రాక్ చేస్తాడు. ఆయనకి ఎప్పటికప్పుడు నేను ఎక్కడ ఉన్నాను, ఏం చేస్తున్నాను, ఎవరితో వున్నాను అనేది చెప్పాలి. కొంచెం చీకటి పడితే నేను బయటికి పోవడానికి వీల్లేదు. అదే నేను కొడుకునైయితే ఈ రకమైన ఆంక్షలు ఎప్పుడూ నాకు ఉండేవి కావు కదా అనుకుంటాను. ఇట్లా నా ప్రతి కదలికని నియంత్రించడం, ఏ మాత్రం స్వేచ్ఛ లేకపోవడం నాకు చాలా కష్టంగా, ఊపిరి ఆడనట్లు ఉంటుంది" అంది మరో అమ్మాయి."నేను నాకు చెందను. నేను అసలు మనిషినే కాను. రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులు ఏవీ నాకు లేవు. నాకు ఆలోచన, తెలివి, హృదయం లేవని, నేను ఎప్పుడూ ఇతరుల అధీనంలో వుండాలని చెప్పే ఈ కుటుంబాలు, సంస్కృతీ, పెళ్లి, పితృస్వామ్యం నాకు వద్దే వద్దు" అంది ఇంకొక అమ్మాయి. ఇలా అంటున్న ఈ అమ్మాయిలు మీ ఇంట్లో వున్న, మీ కూతుళ్లు, అక్క చెల్లెళ్లు కూడా కావచ్చు. వాళ్ళు ఏమి అంటున్నారో ఇప్పుడన్నా విని తీరక తప్పదు మన సమాజానికి, ప్రభుత్వాలకి. మన కుటుంబాలకి, ముఖ్యంగా పురుషులకి కూడా.రేపిస్టులను లోపల పెట్టండి, అమ్మాయిలను కాదు! బేటీ లొకేషన్ చెక్ చేయకండి, బేటా ఇంటెంట్ చెక్ చేయండి! అమ్మాయిలకు వాళ్ళ ప్రాథమిక హక్కులు వాళ్లకి కావాలి! ఏక్ కచోరి, దో సమోసా, ఇన్ మర్దోన్ కా క్యా భరోసా! (ఒక కచోరీ, రెండు సమోసాలు.. ఈ మగవాళ్లపై ఎలా నమ్మకం ఉంచాలి?), హమారీ స్కర్ట్ నహీ చోటీ, ఇన్ మర్దోన్ కి సోచ్ హై చోటీ! (మా స్కర్ట్ చిన్నది కాదు, ఈ మగవాళ్ల ఆలోచన చిన్నది) తోడ్ కర్ రఖ్ దో వోహ్ సమాజ్, నారీ ఇస్ మే బందీ హై ఆజ్!(స్త్రీని బంధించిన ఆ సమాజాన్ని పగలగొట్టండి) పితృస్వామ్యం నశించాలి, స్త్రీలు వస్తువుల, క్యూటీలు కాదు వాళ్ళు విప్లవాలు. రేపిస్టులను శిక్షించండి, ఆడపిల్లల్ని కాదు!! "ఇట్స్ నాట్ ఎ ఉమెన్స్ సేఫ్టీ ఇష్యూ, ఇట్ ఎ మేలే వయోలెన్స్ ఇష్యూ" వంటి నినాదాలు ఢిల్లీ వీధుల్లో మారుమోగాయి. అప్పటికప్పుడు ఎంతో సృజనాత్మకంగా మీమ్స్, పోస్టర్లు, రీల్స్, పాటలతో హాస్యాన్ని, దానితోపాటు అవగాహనాతో పురుషాధిపత్య సమాజంపై సీరియస్ విశ్లేషణలు చేశారు ఈ అమ్మాయిలు. ఈ జన్ జీ ఆడపిల్లలు తమను కేవలం ఇన్‌స్టా రీల్స్ చేసే, రాజకీయాలు ఏమీ తెలియని, పట్టించుకోని తరంగా భావించవద్దని గట్టిగా మళ్ళీ సమాజానికి చెప్పారు. నిజానికి ఢిల్లీలో జన్ జీ అమ్మాయిలు ఇప్పుడు కోరింది యూనివర్శిటీలు, రోడ్లు, పార్కుల చుట్టూ మెరుగైన స్ట్రీట్ లైటింగ్. మరిన్ని డిటిసి/ షటిల్ బస్సులు, మహిళలకు డిస్కౌంటెడ్ మెట్రో పాస్‌లు. పనిచేసే పబ్లిక్ టాయిలెట్లు, మెన్స్టువల్ హెల్త్




సౌకర్యాలు కల్పించాలి అని.రాత్రి సమయంలో సురక్షితంగా ప్రయాణం చేయగలిగే పరిస్థితి, కర్ఫ్యూలు, మోరల్ పోలీసింగ్ లేకుండా పబ్లిక్ స్పేస్‌లను ఉపయోగించే స్వేచ్ఛ ఉండాలి అంటున్నారు. అలాంటి రక్షణ ఏర్పాట్లు చేయకుండా పార్కులను సూర్యాస్తమయం తర్వాత మూసివేస్తునారు. అది పరిష్కారం కాదు అంటున్నారు. సిసిటివిలు, పోలీసు పెట్రోలింగ్, ప్రభుత్వ జవాబుదారీతనం, అత్యాచారాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అన్న డిమాండ్లను చేస్తునారు. మనది రేపిస్ట్ నేషన్, రేపిస్ట్ కల్చర్ అని, రేపిస్ట్ తరం ఈ దేశంలో ఇప్పుడు వేగంగా తయారవుతున్నదని జన్ జీ అమ్మాయిలు అంటే కోపం తెచ్చుకుని లాభం లేదు. ఒక పక్క స్త్రీలను పూజిస్తాము అంటూనే, మరో పక్క మొన్నటి కావడి యాత్రలో, నిన్నటి వినాయక నిమజ్జనాల్లో డిజె మ్యూజిక్ మోతల మధ్య సాగిన అసభ్య నృత్యాలను, పురుషులు, మైనర్ మగపిల్లల లైంగిక సౌజ్ఞలను ఒక్కసారి గుర్తుచేసుకుంటే, మోరల్ పోలీసింగ్ పేరిట వాళ్ళమీద జరుగుతున్న లైంగిక హింస, కంట్రోలింగ్ అత్యాచారాలను గమనిస్తే ఈ ఆడపిల్లల మాటల్లో నిజం బోధపడుతుంది.సెప్టెంబర్ 21న ఢిల్లీలో కల్కాజీ సమీపంలోని ఆస్థా కుంజ్ పార్క్‌లో ముగ్గురు వ్యక్తులు పోలీసులుగా నటించి, 17 ఏళ్ల అమ్మాయిపై గ్యాంగ్ రేప్ చేశారన్న ఆరోపణల తర్వాత, విద్యార్థుల ఆందోళన తీవ్రమైంది. లేడీ శ్రీ రాం కాలేజీ యాజమాన్యం మేము విద్యార్థినులకు రక్షణ ఇవ్వలేం అంటూ అమ్మాయిలకు ఆన్‌లైన్ లో పాఠాలు చెప్పడం మొదలు పెట్టింది. రక్షణ కల్పించాల్సిన, చర్యలు తీసుకోవలసిన అన్ని వ్యవస్థలు, ఎప్పటివలె తప్పులను అమ్మాయిల ఎంతో సృజనాత్మకంగా మీమ్స్, పోస్టర్లు, రీల్స్, పాటలతో హాస్యాన్ని, దానితోపాటు అవగాహనాతో పురుషాధిపత్య సమాజంపై సీరియస్ విశ్లేషణలు చేశారు ఈ అమ్మాయిలు. ఈ జన్ జీ ఆడపిల్లలు తమను కేవలం ఇన్‌స్టా రీల్స్ చేసే, రాజకీయాలు ఏమీ తెలియని, పట్టించుకోని తరంగా భావించవద్దని గట్టిగా మళ్ళీ సమాజానికి చెప్పారు.పైనే నెట్టి, తమ వైఫల్యాలను కప్పిపెట్టుకునే ప్రయత్నాలు చేశాయి. ఇది విద్యార్థినులకు మరింత ఆగ్రహాన్ని కలిగించింది. కోచింగ్ సెంటర్ నుంచి సహ విద్యార్థి మోటారు సైకిల్ పై ఇంటికి వస్తున్న ఒక అమ్మాయిపై బీహార్ లోని జామియాలో సెప్టెంబర్ 20వ తేదీన కొందరు మగ పిల్లల బృందం ప్రవర్తించిన తీరు,ఆ అమ్మాయిని ఎత్తుకుపోవడానికి చేసిన ప్రయత్నం, అందర్నీ దిగ్భ్రాంతికి గురి చేసింది. బీహార్ లోని, బంక, సమస్తిపూర్, రాజస్థాన్లోని శ్రీ గంగానగర్ లో ఇంకా అనేక ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలే జరిగాయి. పంజాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్శిటీ (ఎల్‌పియు)లో ఒక అమ్మాయిపైన అత్యాచార యత్నం జరిగిందన్న వార్త, అక్కడ అమ్మాయిల హాస్టల్‌లో భయాన్ని, తీవ్రమయిన కల్లోలాన్ని సృష్టించింది. ఇంతకు మునుపు కూడా ఇలాంటి ఘటనలు జరిగి ఉండడంతో అమ్మాయిలు హాస్టల్‌నుంచి బయటకు అడుగు పెట్టాలంటే భయంతో వణికిపోయే పరిస్థితి ఉంది.ఇటీవల జరిగిన వరుస అత్యాచారాలు, లైంగిక దాడులకు వ్యతిరేకంగా ఢిల్లీలో ప్రారంభమైన నిరసనలు ఇప్పుడు దేశంలోని అనేక పట్టణాలకు విస్తరించాయి. హైదరాబాద్ నగరంలో అక్టోబర్ 3వ తేదీ "ఈ వీధులు మావి కూడా" అని ప్రకటిస్తూ, తమ ముందు తరాల స్త్రీలవలే, ఇప్పటి జన్‌జీ యువతులు కూడా స్త్రీలకి హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ ఒకరు ఇస్తే వచ్చేవి కావని, అవి పితృస్వామ్యం చేతిలో బందీ అయ్యాయని గ్రహించారు. పితృస్వామ్య పంజరాన్ని మేము బద్దలు కొడతాం అని జన్ జీ అమ్మాయిలు అనే మాట ఈ తరంలో అన్నా నిజం కావాలి. రాత్రి 9 గంటల నుండీ అర్ధరాత్రి 12 గంటల వరకూ 'మిడ్ నైట్ మార్చ్' నిరసన ప్రదర్శనను, జన్ జీ అమ్మాయులు, స్త్రీలు, ఎల్‌జిబిటి, క్వీర్ కమ్యూనిటీ కలిసి చేస్తున్నారు.డిసెంబర్ 16, 2012 తర్వాత దేశంలో స్త్రీల పరిస్థితి ఏమీ మారలేదు అంటూ ఢిల్లీలో జరిగిన నిర్భయ సంఘటనను గుర్తు చేసుకుంటూ ఎంతో ఆవేదనగా ఇప్పుడు ఢిల్లీ విద్యార్థినులు మాట్లాడుతున్నారు. నిజంగా అదే దేశమంతా జరుగుతున్నది. నిజానికి మనదేశంలో పేదలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, గ్రామీణ ప్రాంతాలలోని స్త్రీలు అనేక వివక్షలతో పాటూ, లైంగిక హింసను, అత్యాచారాలను మరింత పెద్ద ఎత్తున, బాహాటంగా ఎదుర్కొంటున్నారు. అలాగే ఎల్‌జిబిటి, క్వీర్ కమ్యూనిటీలకు చెందిన వారిపై ఇంకా అనేక రెట్లు ఎక్కువ హింస, అత్యాచారాలు జరుగుతున్నాయి. నేరస్థులు శిక్షలు లేకుండా తప్పించుకుంటున్నారు. వీధులు, పార్కులు, హాస్పిటల్స్, కాలేజీలు, రైళ్లు, బస్సు లు ఇట్లా బహిరంగ ప్రదేశాల లోనే కాదు, భద్రత ఉంటుంది అనుకునే పోలీస్ స్టేషన్లో, ఇళ్ళు, విద్యా సంస్థలు, హాస్టల్స్, ఆఫీసులు వంటి ప్రదేశాలలో కూడా స్త్రీలపై లైంగిక హింస, వేధింపులు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. మూడు నెలల పసిపాప నుండి 80 ఏళ్ల వృద్ధురాలు వరకు కూడా ఈ లైంగిక హింసని తప్పించుకో లేకపోవడం మనం చూస్తున్నాం. వాళ్ళు ఎలాంటి దుస్తులు వేసుకున్నారు, చూసేందుకు ఎలా ఉన్నారు, అది ఏ సమయం అనే దానితో ప్రమేయం లేకుండానే ఈ లైంగిక ఆన్ స్లాట్ ఆడవాళ్ళ శరీరాలపై అనునిత్యం జరుగుతూ ఉంది. ఎక్కడా రక్షణ లేని భయానక పరిస్థితుల మధ్య, ఆత్మరక్షణకై, తమ ప్రతి కదలికల్ని తమకు తామే స్వయంగా కంట్రోల్ చేసుకుంటూ స్త్రీలు పితృస్వామ్య పంజరంలో బందీలుగా జీవిస్తున్నారు.అధికారిక గణాంకాలు (ఎన్‌సిఆర్‌బి 2024) ఏమి చెబుతున్నాయి అంటే, 2024లో మహిళలపై నమోదైన నేరాలు 4,41,534. అంటే, రోజుకు సుమారు 1,210 కేసులు. అత్యాచార కేసులు 29,536. అంటే, రోజుకు సుమారు 80. జాతీయ నేర రేటు 64.6 కేసులు లక్ష మహిళలకు. ఢిల్లీలో ఇది సుమారు రెట్టింపు, 130.7 గా వుంది. 2025లో మహిళలపై జరిగిన లైంగిక వేధింపుల సైబర్ క్రైమ్ ఫిర్యాదులు 76,000 నమోదయ్యాయి. 96.8% అత్యాచార కేసుల్లో నిందితుడు బాధితురాలికి తెలిసిన వ్యక్తులే. అంటే కుటుంబ సభ్యుడు, పొరుగువాడు, స్నేహితుడు మొదలైనవారే అన్న మాట. అపరిచితులు అరుదు. ఇలాంటి స్థితిలో రక్షణ ఎక్కడ దొరుకుతుంది ఆడవాళ్ళకి? తమ ముందు తరాల స్త్రీలవలే, ఇప్పటి జన్‌జీ యువతులు కూడా స్త్రీలకి హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ ఒకరు ఇస్తే వచ్చేవి కావని, అవి పితృస్వామ్యం చేతిలో బందీ అయ్యాయని గ్రహించారు. పితృస్వామ్య పంజరాన్ని మేము బద్దలు కొడతాం అని జన్ జీ అమ్మాయిలు అనే మాట ఈ తరంలో అన్నా నిజం కావాలి.

# ఒక దేశం.. రెండు ఆత్మలు..!

భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఇద్దరు మహానేతలు శిఖరాగ్రంలో ఉంటారు. ఆ ఇరువురు నేతలు దేశచరిత్ర ఉన్నంతవరకు బతికే ఉంటారు. వారిద్దరూ అక్టోబర్ 2 తేదీన జన్మించడమనేది ఒక చారిత్రక విశేషం! 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించిన బిడ్డ, 35 ఏళ్ల తర్వాత 1904 అక్టోబర్ 2న ఉత్తరప్రదేశ్‌లోని మొఘల్ సరాయ్‌లో జన్మించిన మరో బిడ్డకు మార్గదర్శి అయ్యాడు. మొదటి బిడ్డ మహాత్మా గాంధీ కాగా, రెండో బిడ్డ భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి. ఒకరు జాతికి స్వేచ్ఛను తెచ్చిపెడితే, మరొకరు ఆ స్వేచ్ఛను కాపాడి, దేశాన్ని ఆకలి నుండి, యుద్ధం నుండి గట్టెక్కించారు. ఈ ఇద్దరి జీవితాలను విడివిడిగా చూస్తే రెండు చరిత్రలు... కలిపి చూస్తే ఒకే తత్వం... అదే నిజాయితీ.మోహన్ దాస్ నుండి మహాత్ముడి వరకు... గాంధీజీ పుట్టుకతో మహాత్ముడు కాదు. ఆయన కూడా మనలాంటి మనిషే. చిన్నప్పుడు అబద్ధం చెప్పాడు. మాంసం తిన్నాడు. స్కూల్లో సగటు విద్యార్థి. ఆయన్ను మహాత్ముడిని చేసింది మూడు ఘటనలు. లండన్‌లో లా చదవడానికి వెళ్ళినప్పుడు, తెల్లవారి మధ్య తనను తాను నిరూపించుకోవడానికి శాఖాహారిగా ఉండటం నేర్చుకున్నాడు. అక్కడే భగవద్గీతను మొదటిసారి ఇంగ్లీష్‌లో చదివాడు. దక్షిణాఫ్రికాలో 1893లో పీటర్ మారిట్జ్ బర్గ్ స్టేషన్‌లో ఫస్ట్ క్లాస్ బోగీ నుండి



గెంటివేయబడ్డాడు.ఆ చలిలో ప్లాట్ ఫారం మీద రాత్రంతా వణుకుతూ కూర్చున్నప్పుడు ఆయన తీసుకున్న నిర్ణయం 'ఇక ఎప్పుడూ అన్యాయాన్ని సహించకూడదు, కానీ హింసతో ఎదుర్కోకూడదు' అనుకున్నాడు. అక్కడే సత్యాగ్రహం అనే ఆయుధం పుట్టింది. 1915లో భారత్‌కు తిరిగి వచ్చాక, గోపాలకృష్ణ గోఖలే సలహా మేరకు ఏడాది పాటు దేశమంతా మూడో తరగతి బోగీలో ప్రయాణించాడు. ఆ ప్రయాణంలోనే ఆయనకు అర్థమైంది.. భారతదేశం అంటే ఢిల్లీ, బొంబాయి కాదని, అది పల్లెల్లో ఉందని. 1920లో సహాయ నిరాకరణకు పిలుపునిచ్చాడు. ప్రజలకు 'బ్రిటిష్ వారి స్కూళ్ళు, కోర్టులు, బట్టలు వద్దని చెప్పి, స్వదేశీకి పునాది వేశాడు. 1930లో దండియాత్ర 24 రోజులు, 388 కిలోమీటర్ల నడకతో సముద్రపు నీటిని మరిగించి ఉప్పు తయారు చేశాడు. ఉప్పు సత్యాగ్రహం అనేది ఉప్పు కోసం కాదు, అది 'నా దేశపు వనరుపై నాకే హక్కు ఉంది' అని చెప్పడం కోసం. 1942లో క్విట్ ఇండియా ఉద్యమం 'కరేంగే యా మరేంగే' (చేస్తాం లేదా చస్తాం) అనే ఈ ఒక్క నినాదంతో దేశం మొత్తాన్ని నిద్ర లేపాడు. ఆయన కన్న కలల స్వరాజ్యాన్ని స్థాపించి చూపించాడు.ఇక భారతరత్న లాల్ బహుదూర్ శాస్త్రి విషయాన్ని వస్తే.. శాస్త్రీజీ జీవితం గాంధీజీ జీవితానికి పూర్తి భిన్నం కాదు, కొనసాగింపు. చిన్నతనంలో తండ్రి చనిపోతే, తల్లి రామదులారీ దేవి కూలి పని చేసి పెంచింది. స్కూలుకు వెళ్ళడానికి చెప్పులు లేవు. గంగా నదిని ఈదుకుంటూ వెళ్ళేవాడు. ఒకసారి స్కూల్ ఫీజు కట్టడానికి డబ్బులు లేక, ఇంట్లోని పాత బట్టలు అమ్మాడు. 16 ఏళ్ల వయసులోనే గాంధీజీ పిలుపుతో చదువు ఆపేసి, స్వాతంత్ర్య ఉద్యమంలోకి వచ్చాడు. జైలుకు వెళ్ళాడు. జైల్లో ఉండగా, తన కూతురు తీవ్ర అనారోగ్యంతో ఉందని తెలిసి, పెరోల్ మీద బయటకు వచ్చాడు. కూతురు చనిపోయింది.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..
## కండక్టర్‌గా మారిన విజయ్



**చెన్నై:** గాంధీ జయంతి సందర్భంగా తమిళనాడు సిఎం విజయ్ 'వెట్రి పయనం' అనే పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఒక్క ఎసి బస్సు మినహా ఏ బస్సులో అయినా మహిళలతో పాటు ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులకు కూడా చార్జీ లేకుండా ప్రయాణించవచ్చు. ఈ పథకం చెన్నైలోని కోయంబేడు బస్టాండ్‌లో ముందుగా మహాత్ముడికి సిఎం నివాళులర్పించారు. అనంతరం బస్సు ఎక్కి మహిళలతో ముచ్చటించారు. అనంతరం కండక్టర్‌గా మారి టికెట్లు ఇచ్చారు.

# అక్టోబర్ 2న ఇద్దరు మహనీయుల జయంతి- గాంధీ, శాస్త్రి దేశానికి అందించిన స్ఫూర్తి ఇదే!




అక్టోబర్ 2, భారతీయులకు జాతీయ పండుగ. ఒకేరోజు ఇద్దరు భరతజాతి ముద్దుబిడ్డల జయంతి వేడుకలు. స్వతంత్ర సముపార్జనే లక్ష్యంగా సత్యాగ్రహమనే ఆయుధంతో ఆంగ్లేయులను ఎదిరించిన మహాత్మాగాంధీ! నిరాడంబరతకు మారుపేరు, రాజకీయ దురంధరుడు లాల్ బహదూర్ శాస్త్రి!

భారత జాతి ముద్దుగా బాపు అని పిలుచుకునే మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 1869, అక్టోబరు 2 న గుజరాత్?లోని పోరుబందర్?లో జన్మించారు. అతని తండ్రి పేరు కరంచంద్ గాంధీ. తల్లి పుతలీ బాయి. భరతజాతి ఆంగ్లేయుల ఉక్కు సంకెళ్లతో ఉక్కిరిబిక్కిరవుతున్న సమయంలో సత్యాగ్రహం, అహింస అనే ఆయుధాలతో కొల్లాయి గట్టి, చేత కర్రబట్టి, నూలు వడికి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలు, కులాలు ఒకటే అని చాటిచెప్పిన బాపూజీ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించాడు. ఆంగ్లేయుల పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం లభించే దాకా అలుపెరగని పోరాటం సాగించాడు. ఎన్నో ఉద్యమాలు!

స్వతంత్ర సమరంలో ఎన్నో సార్లు జైలు కెళ్లిన గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా లాంటి అనేక ఉద్యమాలతో ఆంగ్లేయులను గడగడలాడించి వారి గుండెల్లో నిద్రపోయాడు. ఆంగ్లేయులకు ఇక స్వాతంత్ర్యం ఇవ్వక తప్పదన్న నిర్ణయానికి వచ్చేవరకు గాంధీజీ అలుపెరగని పోరాటం చేశాడు. దాంతో గాంధీజీతో పాటు మరెందరో వీరుల త్యాగఫలంగా 1947, ఆగస్టు 15న దేశానికీ స్వతంత్రం లభించింది.

దుర్మరణం1948 జనవరి 30వ తారీఖున దిల్లీలో బిర్లా నివాసంవద్ద ప్రార్థన సమావేశానికి హాజరవుతున్న గాంధీజీని నాథూరామ్ గాడ్సే కాల్చి చంపాడు. బాపు మరణంతో ఒక శకం అంతమైంది. ఒక ఉద్యమానికి తెర పడింది. ఆనతి నుంచి మహాత్మాగాంధీ జన్మదినమైన అక్టోబర్ 2, జాతీయ పండుగగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. నిరాడంబర భారతరత్నం లాల్ బహదూర్ శాస్త్రి! భారతదేశానికి రెండో ప్రధానమంత్రి, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు, భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన లాల్ బహదూర్ శాస్త్రి 1904 అక్టోబరు 2 జన్మించారు. శాస్త్రి తండ్రి శారదా ప్రసాద్ శ్రీవాస్తవ, తల్లి రామ్ దులారి దేవి. గొప్ప వ్యక్తుల ప్రభావం

యువకుడిగా శాస్త్రి స్వామి వివేకానంద, గాంధీజీ, అనీబిసెంట్ వంటి గొప్ప వ్యక్తుల చరిత్ర, వారు చేసిన సేవలను గూర్చి అధ్యయనం చేసి స్వాతంత్రాలలో చురుగ్గా పాల్గొని అనేక సార్లు జైలుకు కూడా వెళ్లాడు.

బాధ్యతాయుత రైల్వే మంత్రిగా!

దేశానికి స్వాతంత్రోద్యమంపై మక్కువ పెంచుకున్నాడు. గాంధీజీ పిలుపుతో కాంగ్రెస్?లో చేరి స్వాతంత్రోద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో చురుగ్గా పాల్గొని అనేక సార్లు జైలుకు కూడా వెళ్లాడు.

బాధ్యతాయుత రైల్వే మంత్రిగా!

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రధాని నెహ్రూ మంత్రివర్గంలో రైల్వే మంత్రిగా పని చేశారు శాస్త్రి. దేశంలో అతి పెద్ద రైల్వే ప్రమాదం జరిగినప్పుడు శాస్త్రి నైతిక భాధ్యత వహిస్తూ రైల్వే మంత్రిగా రాజీనామా చేసిన మొదటి వ్యక్తిగా చరిత్రలో నిలిచాడు.

దేశ ప్రధానిగా! జవహర్ లాల్ నెహ్రూ మరణం తరువాత దేశానికి రెండవ ప్రధానిగా బాధ్యతలు లేకుండా ఉండడానికి గ్రీన్ రెవల్యూషన్ తీసుకొచ్చాడు. జై జవాన్, జై కిసాన్ అనే నినాదాలతో దేశాన్ని ఒక్క తాటిపై నడిపించిన మహనీయుడు శాస్త్రి. మరణంపాక్‌తో జరుగుతున్న యుద్ధ విరమణ ఒప్పందంపై సంతకాలు చేసేందుకు ఉద్దేశించిన తాష్కెంట్ సమావేశంలో పాల్గొనడానికి వెళ్లిన శాస్త్రి అక్కడే తుదిశ్వాస విడిచారు. ఈ మహనీయులను మరవద్దుదెస సంక్షేమమే ఊపిరిగా, దేశం కోసం ప్రాణాలు సైతం తృణప్రాయంగా విడిచి పెట్టిన ఈ మహనీయులను భరతజాతి ఎన్నటికీ మరువదు. దేశం కోసం, దేశ స్వతంత్రం కోసం వారు చేసిన త్యాగాలు నేటి తరానికి తెలియజేయడానికి ఈ జన్మదిన వేడుకలను పాఠశాలల్లో జరుపుకోవాలి. ఈ మహనీయుల స్ఫూర్తిని వారిలో నింపుతూ, నేటి తరంలో దేశభక్తిని పెంపొందించడమే ఈ జయంతి ఉత్సవాల ప్రధాన ఉద్దేశ్యం. మనం కూడా ఈ మహనీయులు చూపిన బాటలో నడుస్తూ అందరికీ ఆదర్శంగా నిలుద్దాం.

# మహాలయ పక్షాల్లో పితృదేవతలను ఆరాధించాలి- వంశాభివృద్ధి, కుటుంబ శ్రేయస్సు కోసం చేసే పితృకార్యాల విశిష్టత ఇదే!




: పితృ దేవతల ఆరాధనకు పవిత్ర కాలం మహాలయ పక్షాలు! పితృ దేవతలకు అత్యంత ప్రీతికరమైన మహాలయ పక్షాలు పవిత్ర కాలంలో భూమిపై సంచరించే పితృదేవతలు! వంశాభివృద్ధికి తోడ్పడే పితృ దేవతల ఆరాధన! మహాలయ పక్షాలు అంటే?

భాద్రపద మాసంలో పౌర్ణమి మరుసటి రోజు నుంచి భాద్రపద అమావాస్య వరకు ఉన్న పదిహేను రోజుల కాలాన్ని మహాలయ పక్షాలు అని, పితృ పక్షాలు అని అంటారు. పితృదేవతల ఆరాధనకు శ్రేష్టమైన ఈ పక్షం రోజుల్లో శుభకార్యాలు నిషిద్ధం. ఈ ఏడాది సెప్టెంబర్ 27, ఆదివారం నుంచి అక్టోబర్ 10 శనివారం వరకు మహాలయ పక్షాలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా మహాలయ పక్షాల విశిష్టత ఏమిటి? ఈ రోజుల్లో పితృదేవతల ప్రీతి కోసం ఎలాంటి కార్యాలు నిర్వహించాలి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

మహాలయ పక్షాల ప్రాముఖ్యత

సూర్యుడు కన్యారాశిలో సంచరిస్తుండే రోజుల్లో పితృదేవతలకు శ్రద్ధతో శ్రాద్ధ కర్మలు నిర్వహించాలని స్కాంద పురాణంలోని నాగర ఖండంలో వివరించి ఉంది. ఇలా చేయడం వలన ప్రతిరోజూ గయా శ్రాద్ధం చేసిన ఫలితం లభిస్తుందని చతుర్వర్గ చింతామణి గ్రంథంలో వివరించి ఉంది. ఈ ప్రక్రియనే 'దినే దినే గయా తుల్యం' అని అంటారు. మహాలయ పక్షం పదిహేను రోజులు కానీ, కనీసం ఒక్క రోజు కానీ లేదా మహాలయ అమావాస్య రోజైనా పితృ దేవతల ఆరాధన చేయడం వలన పితృ దేవతలు ఒక్క సంవత్సరం పాటు సంతుష్టులు అవుతారని గరుడ పురాణం చెబుతోంది. పూర్వం దేవతలకు రాక్షసులకు మధ్య భీకర యుద్ధం జరిగింది. ఈ యుద్ధం భాద్రపద బహుళ పౌర్ణమి నుంచి అమావాస్య వరకు 15 రోజులు కొనసాగింది. యుద్ధంలో దేవతల బలం సన్నగిల్లగా రాక్షసుల బలం పెరిగింది. ఈ యుద్ధంలో అనేకమంది మహర్షులు, యతులు మరణించారు. ఆయా వీరులు చెందిన రోజులకు యతి మహాలయం, శాస్త్ర హత మహాలయం అనే పేర్లు ఏర్పచేసినా చేయకపోయినా కనీసం మహాలయ డ్డాయి. చివరగా వచ్చిన మహాలయ అమావాస్య నాడు దేవతలు పితృకార్యాలు నిర్వహించి వారి అనుగ్రహంతో తిరిగి శక్తిని పుంజుకుని రాక్షస గణాన్ని యుద్ధంలో ఓడించినట్లుగా పురాణ కథనం. ఆనాటి నుంచి మహాలయ పక్షంలోను, మహాలయ అమావాస్య నాడు పితృ దేవతల ఆరాధన చేయడం సంప్రదాయంగా మారింది.

మహాలయ పక్షంలో మనమేం చేయాలి?

పితృ ఋణం మరువరాదు

మానవుడు తప్పనిసరిగా తీర్చుకోవాల్సిన రుణాల్లో పితృ ఋణం ఒకటి. మహాలయ పక్షాల్లో తమ వారసులు సమర్పించే తర్పణాలు వారికి సంతృప్తి కలిగించి వారి ఆశీర్వాదంతో వంశాభివృద్ధి కలుగుతుందని విశ్వాసం.

కుటుంబ శ్రయస్సు

జీవితంలో భరించలేని కష్టాలు, వృత్తిలో ఎదుగుదల లేకపోవడం, ఆర్థిక సమస్యలు, అప్పుల బాధలు, సంతానం లేకపోవడం వంటి సమస్యలకు పితృదోషమే కారణం. పితృదేవతల అనుగ్రహం పరిపూర్ణంగా ఉంటే కుటుంబ శ్రేయస్సు ఉంటుందని ధర్మశాస్త్ర గ్రంథాలు చెబుతున్నాయి. అందుకే ఏడాది మొత్తం ఏమి చేసినా చేయకపోయినా కనీసం మహాలయ పక్షాలు పదిహేను రోజులు పితృదేవతల అనుగ్రహం కోసం తిల, జల తర్పణాలు, శ్రాద్ధ కర్మలు తప్పనిసరిగా నిర్వహించాలి.

మహాలయ పక్షాల వెనుక పురాణగాథ

పూర్వం దేవతలకు రాక్షసులకు మధ్య భీకర యుద్ధం జరిగింది. ఈ యుద్ధం భాద్రపద బహుళ పౌర్ణమి నుంచి అమావాస్య వరకు 15 రోజులు కొనసాగింది. యుద్ధంలో దేవతల బలం సన్నగిల్లగా రాక్షసుల బలం పెరిగింది. ఈ యుద్ధంలో అనేకమంది మహర్షులు, యతులు మరణించారు. ఆయా వీరులు చెందిన రోజులకు యతి మహాలయం, శాస్త్ర హత మహాలయం అనే పేర్లు ఏర్పడ్డాయి. చివరగా వచ్చిన మహాలయ అమావాస్య నాడు దేవతలు పితృకార్యాలు నిర్వహించి వారి అనుగ్రహంతో తిరిగి శక్తిని పుంజుకుని రాక్షస గణాన్ని యుద్ధంలో ఓడించినట్లుగా పురాణ కథనం. ఆనాటి నుంచి మహాలయ పక్షంలోను, మహాలయ అమావాస్య నాడు పితృ దేవతల ఆరాధన చేయడం సంప్రదాయంగా మారింది.

మహాలయ పక్షంలో మనమేం చేయాలి?

పరమ పవిత్రమైన ఈ మహాలయ పక్షంలో ప్రతిరోజూ సంధ్యావందనం, గాయత్రి జపం చేసి పితృదేవతలకు తర్పణాలు విడిచి పెట్టాలి. గంగాది పుణ్య నదీ తీర్థాల్లో, పుణ్యక్షేత్రాల్లో పితృ దేవతలకు పిండ ప్రదానాలు చేయాలి. జల తర్పణాలు విడిచి పెట్టాలి. పితృదేవతల పేరిట బ్రాహ్మణులకు దానధర్మాలు చేయాలి.

# చదువుతో పాటు ఆధ్యాత్మికత చింతన! - పిల్లలకు ఈ విషయాలు తప్పనిసరి నేర్పాల్సిందే!



పిల్లలకు చదువు ఎంత ప్రధానమో, ఆధ్యాత్మిక చింతన కూడా అంతే అవసరం. దీనివల్ల జీవితంలో సన్మార్గంలో నడవడంతో పాటు, సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి, ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతత ఎలా పొందాలి లాంటి విషయాలు తెలుస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, పిల్లలకు ఆధ్యాత్మిక చింతనను అలవర్చే క్రమంలో పేరెంట్స్ కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలని చెబుతున్నారు. ముందు మీరు తెలుసుకోండి! : కుటుంబపరంగా, సమాజపరంగా వివిధ ఆచారాలు, సంప్రదాయాలు పాటించడం మామూలే! కానీ, ఈ రోజుల్లో చాలామంది వాటి అసలు అర్థం తెలుసుకోకుండా ఎవరికి వచ్చినట్టు వారు మార్చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు పాటించేస్తూ అసలు విషయాన్ని గాలికి వదిలేస్తున్నారు. కాబట్టి, ముందుగా మీరు పిల్లలకు ఏ విషయాలు నేర్పించాలనుకుంటున్నారో వాటి గురించి పూర్తిగా తెలుసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత పిల్లలకు నేర్పించడం వల్ల ఆయా ఆచారాలు, సంప్రదాయాలు వల్ల కలిగే లాభాలు ఏంటో వారు తెలుసుకోగలుగుతారని అంటునా న్రరు. తద్వారా వారికి క్రమేపీ ఆధ్యాత్మికత దిశగా ఆసక్తి కలుగుతుందని పేర్కొంటున్నారు. తిన్న తర్వాత నడక మంచిదట! – ఎందుకు? – నడవకపోతే ఏం జరుగుతుంది? కథలు చెప్పాలి : రామాయణం, మహాభారతం, మహాభాగవతం మొదలైన వాటిలో ఉండే వివిధ అంశాల గురించి పిల్లలకు చిన్నచిన్న కథల రూపంలో చెప్పడం వల్ల వారిలో ఆధ్యాత్మిక భావన పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, జీవితంలో వచ్చే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి? వివిధ సందర్భాల్లో ఎలా ప్రవర్తించాలి వంటి ఎన్నో విషయాలు వారికి వ్యక్తిగత పాఠాలుగా ఉపయోగపడతాయని సూచిస్తున్నారు. చేసి పించాలి : మనం తెలుసుకోవాలనే కానీ ప్రతి మతంలోనూ ఎన్నో మంచి విషయాలు దాగి ఉంటాయి. అయితే, వాటిని పాటించే విషయంలో మాత్రం చాలా మంది పాటించారు. మీరు ఈ తప్పు చేయవద్దని

# కన్య సంక్రమణం వేళ సూర్య భగవానుడిని ఇలా పూజిస్తే- కీర్తి, విజయసిద్ధి ఖాయం!



కన్య సంక్రమణం వేళ సూర్య భగవానుడిని ఇలా పూజిస్తే- కీర్తి, విజయసిద్ధి ఖాయం!

సూర్యుని రాశి మార్పుతో ఏర్పడే సంక్రమణం. సింహ రాశి నుంచి కన్య రాశిలోకి ప్రవేశించనున్న సూర్యభగవానుడు. పితృ దేవతలకు ప్రీతికరం సంక్రమణం. కన్య సంక్రమణం రోజు చేసే సూర్య ఆరాధనతో విజయ సిద్ధి.

సంక్రమణం అంటే?

సంక్రమణం లేదా సంక్రాంతి అంటే సూర్యుడు ఒక రాశి నుంచి మరో రాశిలోకి ప్రవేశించడం లేదా మారడం అని అర్థం. ఒక సంవత్సర కాలంలో సూర్యుడు ద్వాదశ రాశులలో సంచరిస్తాడు. సూర్యుడు ఒక రాశి నుంచి మరో రాశిలోకి మారుతున్న ఆ సమయాన్నే సంక్రమణం అంటారు.

ఏడాదిలో 12 సంక్రాంతులు

సూర్యుడు ప్రతి నెలా ఒక రాశిలోకి మారుతాడు కాబట్టి, సంవత్సరానికి 12 సంక్రాంతులు వస్తాయి. సూర్యుడు ఏ రాశిలోకి ప్రవేశిస్తే ఆ రాశి పేరుతో సంక్రాంతి ఏర్పడుతుంది. కన్య సంక్రమణం విశిష్టత సూర్యుడు సింహ రాశి నుంచి కన్య రాశిలోకి ప్రవేశించే శుభ సమయాన్ని కన్యా సంక్రమణం లేదా కన్యా సంక్రాంతి అంటారు. ఈ ఏడాది సెప్టెంబర్ 17, గురువారం ఉదయం 07:58 గంటలకు నిమిషాలకు సూర్యుడు కన్యారాశిలోకి ప్రవేశిస్తాడు.

మహా పుణ్యకాల ముహూర్తం:

కన్య సంక్రమణం మహా పుణ్యకాలం ఈ రోజు ఉదయం 07:58 నిమిషాల నుంచి ఉదయం 8:13 నిమిషాల వరకు వ్యాపించి ఉంటుంది. ఈ సమయంలో చేసే నదీ స్నానం, సూర్య ఆరాధన, దానధర్మాలు, పితృదేవతల ఆరాధన సాధారణం కంటే కోటిరెట్ల అధికఫలాన్ని ఇస్తాయని విశ్వాసం. కన్య సంక్రమణం ఎలా జరుపుకోవాలి? కన్య సంక్రమణం పవిత్రమైన రోజున భక్తులు నదీస్నానాలు లేదా పుణ్య జలాల్లో స్నానం చేయడం ఆచారంగా వస్తోంది. దీనివల్ల శరీర, మనః శుద్ధితో పాటు జన్మాంతర పాపాలు తొలగిపోతాయని నమ్ముతారు. సూర్య ఆరాధన:

కన్య సంక్రమణం సూర్యుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం సంప్రదాయం. పరమ పవిత్రమైన ఈ రోజు సూర్యోదయం తోనే నిద్ర లేచి నదీస్నానం చేయాలి. అనంతరం ఒక రాగి పాత్రలో నీటిని తీసుకుని అందులో అక్షింతలు, ఎర్రని పూలు వేసి సూర్యునికి అర్ఘ్యం సమర్పించాలి. అనంతరం సూర్యునికి అభిముఖంగా నిలబడి ఆదిత్య హృదయం పారాయణ చేయారాగి పాత్రలో నీటిని తీసుకుని అందులో జస్సు లభిస్తుందని శాస్త్ర వచనం. జరాగి పాత్రలో నీటిని తీసుకుని అంద పితృ దేవతల ఆరాధనరాగి పాత్రలో నీటిని తీసుకుని అందులో

పవిత్రమైన కన్య సంక్రమణం రోజు నదీతీరంలో గతించిన పితృ దేవతలకు పిండ ప్రదానాలు, జల, తిల తర్పణాలు విడిచి పెట్టడం వలన వారికి సద్గతులు లభిస్తాయని విశ్వాసం. అంతేకాదు ఈ రోజు బ్రాహ్మణులకు పితృ దేవతల పేరిట దానధర్మాలు చేయడం వలన వంశాభివృద్ధి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ముఖ్యంగా పితృపక్షాలు గా పిలవబడే మహాలయ పక్షాలలో వచ్చే ఈ కన్యా సంక్రమణం సందర్భంగా చేసే పిండ ప్రదానాలు, దానాలతో పితృ దేవతలు ప్రీతి చెందుతారని శాస్త్రం చెబుతోంది.

జాతకంలో బలపడే సూర్య స్థానం

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఒక వ్యక్తి జీవితంలో సూర్యుడు బలహీనంగా ఉంటే వృత్తి పరంగా అనేక సమస్యలు, ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కన్యా సంక్రమణం రోజు చేసే స్నాన, దాన, జపాల వలన జాతకంలో సూర్యుని స్థానం బలపడుతుంది. ఆర్థిక పరమైన, ఆరోగ్య పరమైన సమస్యలు తగ్గుముఖం పడతాయి. మరో ముఖ్య విశేషం ఏమిటంటే జాతకంలో సూర్య స్థానం బలంగా ఉంటే కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. అందుకే ఈ కన్య సంక్రమణం రోజున చేసే సూర్య ఆరాధన వలన కీర్తి ప్రతిష్టలు కూడా వృద్ధి చెందుతాయి. రానున్న కన్య సంక్రమణం రోజు మనం కూడా సూర్య భగవానుని ఆరాధించి, పితృదేవతలకు తర్పణాలు విడిచి పెడదాం! ఆయురారోగ్య ఐశ్వర్యాలను, వంశాభివృద్ధిని పొందుదాం. ఓం శ్రీ ఆదిత్యాయ నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. తీసుకుని అందులో

పవిత్రమైన కన్య సంక్రమణం రోజు నదీతీరంలో గతించిన పితృ దేవతలకు పిండ ప్రదానాలు, జల, తిల తర్పణాలు విడిచి పెట్టడం వలన వారికి సద్గతులు లభిస్తాయని విశ్వాసం. అంతేకాదు ఈ రోజు బ్రాహ్మణులకు పితృ దేవతల పేరిట దానధర్మాలు చేయడం వలన వంశాభివృద్ధి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ముఖ్యంగా పితృపక్షాలు గా పిలవబడే మహాలయ పక్షాలలో వచ్చే ఈ కన్యా సంక్రమణం సందర్భంగా చేసే పిండ ప్రదానాలు, దానాలతో పితృ దేవతలు ప్రీతి చెందుతారని శాస్త్రం చెబుతోంది.

జాతకంలో బలపడే సూర్య స్థానం

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఒక వ్యక్తి జీవితంలో సూర్యుడు బలహీనంగా ఉంటే వృత్తి పరంగా అనేక సమస్యలు, ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కన్యా సంక్రమణం రోజు చేసే స్నాన, దాన, జపాల వలన జాతకంలో సూర్యుని స్థానం బలపడుతుంది. ఆర్థిక పరమైన, ఆరోగ్య పరమైన సమస్యలు తగ్గుముఖం పడతాయి. మరో ముఖ్య విశేషం ఏమిటంటే జాతకంలో సూర్య స్థానం బలంగా ఉంటే కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. అందుకే ఈ కన్య సంక్రమణం రోజున చేసే సూర్య ఆరాధన వలన కీర్తి ప్రతిష్టలు కూడా వృద్ధి చెందుతాయి. రానున్న కన్య సంక్రమణం రోజు మనం కూడా సూర్య భగవానుని ఆరాధించి,

# చివరి వన్డేలో టీమిండియా కీలక మార్పులు

భారతదేశం వేదికగా జరుగుతున్న భారత్, వెస్టిండీస్ మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆఖరి పోరుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే తొలి రెండు మ్యాచ్‌లలో ఘన విజయాలు సాధించిన టీమిండియా 2-0 తేడాతో అజేయమైన ఆధిక్యాన్ని దక్కించుకుంది. ఇప్పుడు ఆదివారం జరగనున్న మూడో అలాగే చివరి వన్డేలో వెస్టిండీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలని పట్టుదలగా ఉంది. అదే సమయంలో ఇప్పటివరకు తుది జట్టులో ఆడే అవకాశం రాని రిజర్వ్ బెంచ్ ఆటగాళ్లను మైదానంలోకి దించి వారి ప్రతిభను పరీక్షించాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. మహారాజా యదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. గౌహతిలో జరిగిన రెండో వన్డేలో భారత్ అద్భుతమైన ప్రదర్శన చేసి 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో కెప్టెన్ శుభమన్ గిల్ అజేయంగా 223 పరుగులు చేయగా, రోహిత్ శర్మ 101 పరుగులతో రాణించారు. అయితే ఈ సిరీస్‌లో బ్యాటింగ్‌కు అనుకూలంగా పిచ్‌లు మారుతుండటంపై విమర్శలు వస్తున్నాయి. గత మ్యాచ్‌లో రెండు జట్లు కలిసి ఏకంగా 800లకు పైగా పరుగులు సాధించడం విశేషం. భారత్ ప్రధాన కోచ్ గౌతం గంభీర్ సైతం బ్యాట్, బాల్ మధ్య సరైన బ్యాలెన్సింగ్ ఉండాలని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా భారత బౌలర్లు మిగతా ఓవర్లలో వికెట్లు తీయడానికి కాస్త ఇబ్బంది పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. సిరీస్ ఇప్పటికే మనవశం కావడంతో మేనేజ్‌మెంట్ తుది జట్టులో కొన్ని ప్రయోగాలు చేయడానికి ఇది సరైన సమయంగా భావిస్తోంది. రుతురాజ్ గైక్వాడ్, కేఎల్ రాహుల్, నితీశ్ కుమార్ రెడ్డి, మొహమ్మద్ సిరాజ్ వంటి ఆటగాళ్లకు తుది జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. తొలి రెండు మ్యాచ్‌లలో ఓపెనర్లు రోహిత్, గిల్‌తో పాటు కోహ్లీ కూడా అద్భుతంగా రాణించారు. స్క్వాడ్‌లో మొత్తం 15 మంది ఆటగాళ్లు ఉండగా, కేవలం బెంచ్‌కే పరిమితమైన వారికి ఆడే



సమయం లభిస్తుంది. అయితే గత మ్యాచ్‌లో ఎడమ కాలి హ్యామ్‌స్ట్రింగ్ గాయం కారణంగా ప్రసిద్ధ్ కృష్ణ చివరి మ్యాచ్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో అన్షుల్ కంబోజ్ జట్టులోకి వచ్చాడు. భారత పేస్ బౌలింగ్ విభాగంలో యువ ఆటగాళ్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. తొలి రెండు మ్యాచ్‌లలో ఆడే అవకాశం రాని స్థానిక పేసర్ మొహమ్మద్ సిరాజ్ తుది జట్టులోకి తిరిగి వచ్చే ఛాన్స్ ఉంది. శ్రీలంక పర్యటన తర్వాత సిరాజ్ తన అత్యుత్తమ లయను అందుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాడు. గురునూర్ బ్రార్, ఆకిబ్ నబీ వంటి యువ సంచలనాలు కూడా అవకాశాల కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ ఏడాది చివరిలో న్యూజిలాండ్‌తో జరగబోయే ఐదు మ్యాచ్‌ల సిరీస్‌కు ముందు, ఈ ఆఖరి వన్డే యువ బౌలర్లకు తమ సత్తా నిరూపించుకోవడానికి గొప్ప వేదిక కానుంది. ముల్లాంపూర్ వేదికగా పురుషుల వన్డే మ్యాచ్ జరగడం ఇదే మొదటిసారి. ఇక్కడి పిచ్ బౌలర్లకు కొంత వరకు సహకరిస్తుందని భావిస్తున్నారు. సిరీస్ కోల్పోయినప్పటికీ, వెస్టిండీస్ జట్టు తమ బ్యాటింగ్‌తో ఆకట్టుకుంది. గత మ్యాచ్‌లో ఆ జట్టు 405 పరుగులు సాధించి సంచలనం సృష్టించింది. జాన్ క్యాంప్‌బెల్, షై హోప్, అమీర్ జాంగూ సెంచరీలతో అదరగొట్టారు. భారత్ చేతిలో ఓడిపోయినప్పటికీ, తమ బ్యాటింగ్ వైఫల్యాలను సరిదిద్దుకొని ఈ ఆఖరి మ్యాచ్‌లో విజయం సాధించి పరువు నిలుపుకోవాలని కరీబియన్ జట్టు భావిస్తోంది.

# కొన్ని విషయాలు మనతోనే ఉండాలి

- రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు



వెస్టిండీస్‌తో జరిగిన రెండో వన్డేలో అద్భుత శతకంతో మెరిసిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ చేసిన ప్రత్యేక సంబరాలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. సెంచరీ పూర్తయ్యాక సాధారణంగా బ్యాట్ పైకెత్తే క్రికెటర్లకు భిన్నంగా.. హిట్‌మ్యాన్ హై-నీ జాగింగ్ తరహాలో వినూత్నంగా అడుగులు వేస్తూ సంబరాలు చేసుకున్నాడు. ఈ డిఫరెంట్ సెలబ్రేషన్ వెనుక ఉన్న రహస్యమేంటని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, రోహిత్ స్పందిస్తూ.. "కొన్ని విషయాలు మనతోనే ఉండాలి, ప్రతీదీ బయటకు చెప్పాల్సిన అవసరం లేదు" అని వ్యాఖ్యానించడం విశేషం. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ విధించిన 406 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో రోహిత్ శర్మ (75 బంతుల్లో 101) కీలక పాత్ర పోషించాడు. యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (223 నాటౌట్)తో కలిసి తొలి వికెట్‌కు ఏకంగా 255 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ క్రమంలోనే రోహిత్ తన వన్డే కెరీర్‌లో 35వ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత తన వైరల్ సెలబ్రేషన్ గురించి రోహిత్ మాట్లాడుతూ, అది తన వ్యక్తిగత విషయమని స్పష్టం చేశాడు. మైదానంలోనే ఉన్న రవీంద్ర జడేజా కూడా ఈ సంబరం వెనుక ఉన్న కారణాన్ని అడగ్గా, డ్రెస్సింగ్ రూమ్‌కి వచ్చాక చెబుతానని దాటవేసినట్లు రోహిత్ తెలిపాడు. అయితే డైవ్ చేస్తూ, గాల్లోకి ఎగురుతూ జెట్ స్పీడ్‌లో సంబరాలు చేసుకోవాలని జడేజా సలహా ఇచ్చాడని, కానీ 50 ఓవర్లు ఫీల్డింగ్ చేసి, మరో 30 ఓవర్లు బ్యాటింగ్ చేసిన తనకు అంత శక్తి లేదని సరదాగా సమాధానమిచ్చానని రోహిత్ పేర్కొన్నాడు. భారీ ఛేదనలో స్కోరుబోర్డు ఒత్తిడిని పక్కనపెట్టి కేవలం భాగస్వామ్యంపైనే దృష్టి పెట్టామని రోహిత్ వెల్లడించాడు. ఆఖరి వరకు నిలబడి డబుల్ సెంచరీతో జట్టును గెలిపించిన గిల్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు.

# ఆస్ట్రేలియా ఏ జట్టుతో రెండో టెస్టు ఉత్కంఠభరిత డ్రా



- 1-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్ ఏ జట్టు

భారత్ ఏ, ఆస్ట్రేలియా ఏ జట్ల మధ్య జరిగిన రెండో అనధికారిక టెస్టు మ్యాచ్ థ్రిల్లర్‌ను తలపించింది. చివరి రోజు అసాధారణ పోరాటపటిమ కనబరిచిన యశ్ రాథోడ్, షామ్స్ ములానీ గట్టి పట్టుదలతో క్రీజులో నిలబడి మ్యాచ్‌ను డ్రాగా ముగించారు. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ ఏ 1-0 తేడాతో కైవసం చేసుకుంది. తొలి టెస్టులో 162 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్, ఈ మ్యాచ్‌ను డ్రా చేసుకోవడంతో సిరీస్ విజేతగా నిలిచింది. శుక్రవారం, నాలుగో రోజు ఆటలో 365 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన భారత్ ఏ, ఆట ముగిసే సమయానికి 103 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 310 పరుగులు చేసింది. విజయానికి 55 పరుగుల దూరంలో నిలిచినప్పటికీ, ఆసీస్ బౌలర్ల నిరంతర దాడిని తట్టుకుని ఓటమిని తప్పించుకోవడంలో సఫలమైంది. నైట్‌వాచ్‌మన్‌గా వచ్చిన తుషార్ దేశ్‌పాండే (52), యశ్ రాథోడ్ (80) హాఫ్ సెంచరీలతో కీలక పాత్ర పోషించగా, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన షామ్స్ ములానీ (131 బంతుల్లో 26) అద్భుతమైన డిఫెన్స్‌తో మ్యాచ్‌ను కాపాడాడు. నాలుగో రోజు ఆట ప్రారంభంలోనే భారత్ ఏ పై ఒత్తిడి పెరిగింది. అయితే నైట్‌వాచ్‌మన్ తుషార్ దేశ్‌పాండే సుమారు 180 నిమిషాల పాటు క్రీజులో నిలబడి ఆసీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నాడు. కెప్టెన్ దేవదత్ పడిక్కల్ (26)తో కలిసి 60 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అయితే లంచ్ తర్వాత ఆసీస్ బౌలర్ లియామ్ స్కాట్ (5/52) తన పదునైన బౌలింగ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. వైవిధ్యభరిత బౌన్స్‌తో ఇబ్బంది పెడుతూ పడిక్కల్, దేశ్‌పాండేలతో పాటు తొలి మ్యాచ్ సెంచరీ హీరో కుమార్ కుశాగ్రను కూడా పెవిలియన్ చేర్చాడు. దీంతో భారత్ ఏ 199 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట దశలో యశ్ రాథోడ్, షామ్స్ ములానీ జతకలిశారు. ఓటమి అంచున ఉన్న జట్టును గట్టెక్కించడానికి వీరోచితంగా పోరాడారు. వీరిద్దరూ ఎనిమిదో వికెట్‌కు 131 బంతులు ఎదుర్కొని 85 పరుగుల అమూల్యమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మ్యాచ్ డ్రా దిశగా సాగుతున్న దశలో లియామ్ స్కాట్ మళ్లీ చెలరేగాడు. మొదట రాథోడ్‌ను, ఆ తర్వాత ములానీని ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేసి ఉత్కంఠను తారాస్థాయికి చేర్చాడు. చివరి మూడు ఓవర్లు మిగిలి ఉండగా భారత్ చేతిలో ఒక్క వికెట్ మాత్రమే ఉంది. అన్షుల్ కంబోజ్ స్థానంలో సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన ప్రఫుల్ హింగేతో కలిసి నచికేత్ భూతే (20 నాటౌట్) చివరి ఓవర్లను జాగ్రత్తగా ఆడి మ్యాచ్‌ను డ్రాగా ముగించాడు. దీంతో భారత్ ఏ శిబిరంలో సంబరాలు మిన్నంటాయి.

# హార్దిక్ లేకుండా 2027 వన్డే ప్రపంచకప్ గెలవడం కష్టం

- మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ సూచన



వన్డే ప్రపంచకప్ 2027 టోర్నీలో భారత్ విజయం సాధించాలంటే ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఉండటం కీలకమని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అన్నాడు. అతను ఉంటే జట్టు సమతూకంగా ఉంటుందని అభిప్రాయపడ్డాడు. హార్దిక్ పాండ్యా పూర్తిగా ఫిట్‌గా ఉంచి, ప్రపంచకప్‌కు సిద్ధం చేయడం హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ముందున్న అతి పెద్ద సవాల్ అని చెప్పుకొచ్చాడు.ఐసీసీ వన్డే ప్రపంచకప్ 2027 షెడ్యూల్‌ను ఐసీసీ గురువారం ప్రకటించింది. అక్టోబర్ 2 నుంచి నవంబర్ 21 వరకు సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియాలో జరగనుంది. తొలి మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్‌తో భారత్ తలపడనుంది. హార్దిక్ పాండ్యా ఇప్పటికే 2019, 2023 ప్రపంచకప్‌లు ఆడాడు. 2023లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంగా చీలమండ గాయం కావడంతో టోర్నీకి దూరమయ్యాడు. అతని గైర్హాజరీ టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది.తాజాగా మెగా టోర్నీ గురించి మాట్లాడిన గంగూలీ.. హార్దిక్ పాండ్యా అవసరాన్ని నొక్కి చెప్పాడు. 'ప్రపంచకప్‌లో టీమిండియా కాంబినేషన్‌కు హార్దిక్ పాండ్యా చాలా ముఖ్యం. అతన్ని మైదానంలో ఫిట్‌గా ఉంచడం గంభీర్ ముందున్న అతి పెద్ద సవాల్. ప్రస్తుతం అతను తగినంత క్రికెట్ ఆడటం లేదు. ఒకవేళ హార్దిక్ పాండ్యా అందుబాటులో లేకపోతే నితీష్ రెడ్డి ప్రత్యామ్నాయం అవుతాడు. కానీ నితీశ్‌ను హార్దిక్‌కు ప్రత్యామ్నాయంగా చూడాలంటే అప్పటివరకు అతను నిలకడగా క్రికెట్ ఆడాలి. ఆ స్థాయిలో ప్రదర్శన చేయాలి.'అని సౌరవ్ గంగూలీ జియో హాట్‌స్టార్‌తో అన్నాడు. 'రవీంద్ర జడేజా కూడా మరో ప్రత్యామ్నాయం. కానీ సౌతాఫ్రికా కండిషన్స్‌లో స్పిన్ కంటే పేస్ ఆల్‌రౌండర్ అవసరం ఉంటుంది. భారత టాప్-5 బ్యాటర్లలో ఎవరూ బౌలింగ్ చేయరు కాబట్టి. భారత్‌కు ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ కావాలంటే ఆల్‌రౌండర్‌ను ఆడించాల్సిందే. తొలి మ్యాచ్‌లోనే భారత్ బలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవడం మంచిదే. సెకండాఫ్‌లో సౌతాఫ్రికాతో జరిగే మ్యాచ్ కోసం నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. సొంత గడ్డపై జరిగే ప్రపంచకప్‌కు సౌతాఫ్రికా బలమైన జట్టుతో బరిలోకి దిగుతోంది.'అని గంగూలీ చెప్పుకొచ్చాడు. భారత మాజీ వికెట్‌కీపర్ పార్థివ్ పటేల్ కూడా షెడ్యూల్‌పై స్పందించాడు. ఆరంభంలోనే రెండు కఠినమైన మ్యాచ్‌లు ఆడటం ద్వారా టీమిండియా కాంబినేషన్‌ను పరీక్షించుకోవచ్చని, కీలక ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఫామ్, వర్క్‌లోడ్‌ను అవసరానికి తగ్గట్టు చూసుకొవచ్చని చెప్పాడు. ఈ ఫార్మాట్ పాకిస్థాన్‌కు బాగా నచ్చుతందని, కనీసం సూపర్ 7 చేరవచ్చని ఆ జట్టు భావిస్తుందని సెటైర్లు పేల్చాడు.

# రిటైర్మెంట్ ప్రకటించిన యుజ్వేంద్ర చాహల్!



టీమిండియా వెటరన్ లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ రెడ్ బాల్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌తో పాటు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు ప్రకటించాడు. కౌంటీ క్రికెట్‌లో భాగంగా లార్డ్స్‌లో తన చివరి ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ఆడిన అనంతరం చాహల్ తన నిర్ణయాన్ని వెల్లడించాడు. దాంతో భారత్ తరఫున టెస్ట్ క్రికెట్ ఆడాలనే చాహల్ కలలకు అధికారికంగా తెరపడినట్లయింది. వైట్‌బాల్ క్రికెట్‌లో మాత్రం రీఎంట్రీ కోసం తన ప్రయత్నాలు కొనసాగుతాయని స్పష్టం చేశాడు. 'భారత్ తరఫున టెస్ట్ క్యాప్ అందుకోవడం నా కెరీర్ లో అతిపెద్ద కల. కానీ ఇకపై అది నెరవేరకపోవచ్చు. ఈ ఫార్మాట్‌లో ఇప్పటివరకు సాగిన నా ప్రయాణం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. రెడ్ బాల్ క్రికెట్ అనేది ఓ ఫార్మాట్ మాత్రమే కాదు. ఆటగాళ్లకు ఓపిక, క్యారెక్టర్, మైదానంలో కొన్ని గంటల పాటు శ్రమించడంలో ఉన్న అసలైన సంతోషాన్ని తెలియజేస్తుంది.'అని చాహల్ చెప్పుకొచ్చాడు. హర్యానా తరఫున 2009లో చాహల్ ఫస్ట్‌క్లాస్ కెరీర్‌ను ప్రారంభించాడు. తన 17 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో 49 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 32.27 యావరేజ్‌తో 148 వికెట్లు నేలకూల్చాడు. కౌంటీ క్రికెట్‌లో ఇంగ్లండ్ నార్తాంప్టన్‌షైర్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించిన చాహల్..

# ‘నా వైఫ్ మిస్సింగ్‘.. చాలాకాలం తర్వాత మళ్లీ జోడీగా వరుణ్ సందేశ్, శ్వేతా బసు

‘కొత్త బంగారు లోకం‘ చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్ జంట చాలా కాలం తర్వాత మళ్లీ తెరపైకి రాబోతోంది. వీరిద్దరూ ప్రధాన పాత్రల్లో ‘ఆహా‘ ఓటీటీ సమర్పిస్తున్న సరికొత్త ఒరిజినల్ సిరీస్ ‘నా వైఫ్ మిస్సింగ్‘. వినూత్నమైన కంటెంట్‌తో సబ్‌స్క్రైబర్లను నిరంతరం ఆకట్టుకుంటున్న ఆహా, ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. భార్య కనపడటం లేదంటూ ఒక భర్త పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ కథ మొదలవుతుంది. ఈ కేసులో నిజమేంటి అనే అంశం చుట్టూ కథనం సాగుతుందని తెలుస్తోంది. ఇటీవల ఆహా విడుదల చేసిన అప్‌డేట్‌లో “ప్రతి కేసుకు ఒక కథ ఉంటుంది, ఈ కేస్ లో నిజం ఏంటి?“ అనే క్యాప్షన్ ప్రేక్షకులలో క్యూరియాసిటీని మరింత పెంచింది. తన భార్య మిస్సయ్యిందంటూ వరుణ్ సందేశ్ కంప్లైంట్ ఇవ్వడం, దాని వెనుక ఉన్న రహస్యం ఏమిటనేది సిరీస్‌లో ఉత్కంఠభరితంగా చూపించనున్నారని సమాచారం.వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్‌లది టాలీవుడ్‌లో ఒక సక్సెస్‌ఫుల్ పెయిర్. ‘కొత్త బంగారు లోకం‘ తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న ప్రాజెక్ట్ ఇదే కావడంతో సిరీస్‌పై అంచనాలు సహజంగానే పెరిగాయి. చాలా ఏళ్ల తర్వాత ఈ జంట మళ్లీ కలిసి నటించడం ఈ ప్రాజెక్ట్‌కు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది.ఈ సిరీస్‌ను తెలుగుతో పాటు తమిళ భాషల్లో కూడా ఒకేసారి అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆహా ప్రకటించింది. మిస్సింగ్ కేసు వెనుక ఉన్న మిస్టరీ ఏంటి? నిజంగానే శ్వేతా బసు పాత్ర అదృశ్యమైందా? లేక దీని వెనుక ఇంకేదైనా కుట్ర ఉందా? అనే ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే సిరీస్ చూడాల్సిందే. త్వరలోనే ‘నా వైఫ్ మిస్సింగ్‘ స్ట్రీమింగ్ తేదీని అధికారికంగా ప్రకటిస్తామని ఆహా టీమ్ తెలిపింది.




# రజనీకాంత్ ‘జైలర్ 2‘ ట్రైలర్‌కు ముహూర్తం ఖరారు.. పండగకు ముందే రానున్న టైగర్!

సూపర్‌స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న ‘జైలర్ 2‘ సినిమాకు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చేసింది. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ అధికారిక థియేట్రికల్ ట్రైలర్‌ను అక్టోబర్ 5, 2026న విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అధికారికంగా ప్రకటించింది. బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన ‘జైలర్‘కు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో, కళానిధి మారన్ సమర్పణలో సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇప్పటికే యూట్యూబ్‌లో ఈ సినిమా పేరుతో అనేక ఫ్యాన్-మేడ్, కాన్సెప్ట్ ట్రైలర్లు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో, అక్టోబర్ 5న రాబోయేది అఫీషియల్ ట్రైలర్ అని మేకర్స్ స్పష్టతనిచ్చారు. ఈ చిత్రంలో రజనీకాంత్ మరోసారి తన ఐకానిక్ ‘టైగర్‘ ముత్తువేల్ పాండియన్ పాత్రలో కనిపించి ప్రేక్షకులను అలరించనున్నారు.ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ అందిస్తున్న సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఇప్పటికే విడుదలైన ‘హుకుమ్ రీలోడెడ్‘ థీమ్ సాంగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది.

తారాగణం పరంగా కూడా ఈ సీక్వెల్ మరింత భారీగా ఉండనుంది. ఎస్.జె. సూర్య, విద్యాబాలన్, మిథున్ చక్రవర్తి ముఖ్య పాత్రలు పోషిస్తుండగా, తొలి భాగంలో అదరగొట్టిన మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్‌లతో పాటు ఈసారి విజయ్ సేతుపతి కూడా ప్రత్యేక అతిథి పాత్రలో మెరవనున్నారు. దీంతో ‘జైలర్ 2‘పై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.ద




# తెలుగులోకి ‘హనుమాన్ అంశ్’.. రిలీజ్ డేట్ వచ్చేసింది!

ఆధ్యాత్మిక కథాంశంతో తెరకెక్కిన ‘హనుమాన్ అంశ్’ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లు సాధిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.400 కోట్ల మార్క్‌ను దాటిన ఈ సినిమా.. ఎట్టకేలకు తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా తెలుగు వెర్షన్‌ను విడుదల చేయనున్నట్లు హోంబలే ఫిల్మ్స్ ప్రకటించింది.నిజానికి ఈ సినిమా తెలుగు వెర్షన్ సెప్టెంబర్ 18న విడుదల కావాల్సి ఉంది. దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌కు చెందిన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ తెలుగు వెర్షన్‌ను సమర్పించనున్నట్లు తొలుత ప్రచారం జరిగింది. అయితే డీల్ కుదరకపోవడంతో త్రివిక్రమ్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు సమాచారం.

సెప్టెంబర్ 15న హైదరాబాద్‌లో తెలుగు టీజర్‌ను విడుదల చేసేందుకు ఏర్పాట్లు కూడా చేశారు. అయితే చివరి నిమిషంలో ఆ కార్యక్రమం రద్దయింది. ఇప్పుడు హోంబలే ఫిల్మ్స్ స్వయంగా తెలుగు విడుదల బాధ్యతలను తీసుకుంది.

కేవలం రూ.1.8 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కినట్లు చెబుతున్న ఈ సినిమా.. సెప్టెంబర్ 28 నాటికి భారత్‌లో రూ.300 కోట్లకు పైగా నెట్ వసూళ్లు సాధించింది. 52వ రోజుకు ఈ మార్క్‌ను అందుకుంది. ప్రపంచవ్యాప్తంగా రూ.400 కోట్లకు పైగా వసూళ్లు రావడంతో చిత్రబృందం ఆనందం వ్యక్తం చేస్తోంది.విశాల్ చతుర్వేది దర్శకత్వం వహించిన ఈ సినిమా.. నీమ్ కరోలి బాబా జీవిత ప్రేరణతో తెరకెక్కిన ఆధ్యాత్మిక కథ. లక్ష్మీ నారాయణ్ అనే వ్యక్తి ఆధ్యాత్మిక మార్గంలోకి వెళ్లి ప్రముఖ సాధువుగా ఎలా మారాడన్నదే కథ. నీమ్ కరోలి బాబా పాత్రలో శోభినవ్ సత్యా నటించారు. విహాన్ షెదెగే, పూర్ణిమ తివారీతో పాటు పలువురు కీలక పాత్రల్లో కనిపించారు.




# ‘రణబాలి’ పాత్ర వెనుక ముగ్గురు రాయలసీమ వీరులు..

## డైరెక్టర్ రాహుల్ ఆసక్తికర విషయాలు!



విజయ్ దేవరకొండ, రష్మిక జంటగా నటిస్తున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా ‘రణబాలి’పై ఆసక్తి పెరుగుతోంది. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా పోరాడిన సింగనమల బొబ్బిలి రణబాలి అనే యోధుడి పాత్రలో విజయ్ కనిపించనున్నారు. దసరా కానుకగా అక్టోబరు 16న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో సినిమా మేకింగ్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను చిత్ర బృందం వెల్లడిస్తోంది.

‘రణబాలి’ పాత్రను రాయలసీమకు చెందిన ముగ్గురు పాలెగాళ్ల వీరోచిత గాథల నుంచి స్ఫూర్తి పొంది తీర్చిదిద్దినట్లు దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ తెలిపారు. బుడ్డా వెంగళ్‌రెడ్డి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, గడేకల్ బొబ్బిలి నాగిరెడ్డి జీవితాలు ఇందులో కీలకంగా నిలిచాయని చెప్పారు.

ఈ ముగ్గురు వీరుల కథలు ఇప్పటికీ రాయలసీమలో పాటల రూపంలో ప్రచారంలో ఉన్నాయని రాహుల్ తెలిపారు. వారి జీవితాల్లోని వీరోచిత ఘటనలు, ప్రజల్లో ప్రచారంలో ఉన్న కథనాల నుంచి అంశాలను తీసుకుని ‘రణబాలి’ పాత్రను రూపొందించినట్లు వివరించారు. దీంతో విజయ్ పోషిస్తున్న పాత్ర వెనుక రాయలసీమ చరిత్ర, జానపద గాథల ప్రభావం ఉన్నట్లు తెలుస్తోంది.బ్రిటిషర్లకు వ్యతిరేకంగా పోరాడే యోధుడిగా విజయ్ దేవరకొండను ఈ సినిమాలో చూపించనున్నారు. రష్మిక కథానాయికగా నటిస్తోంది. పీరియాడికల్ నేపథ్యంతో తెరకెక్కిన ఈ యాక్షన్ డ్రామాను దసరా సందర్భంగా అక్టోబరు 16న థియేటర్లలో విడుదల చేయనున్నారు.



# లెజెండ్‌తో స్క్రీన్ పంచుకోబోతున్న భాగ్యశ్రీ..



సౌత్ సినిమా ఇండస్ట్రీలో వరుస అవకాశాలతో దూసుకెళ్తున్న అందాల భామ భాగ్యశ్రీ బోర్సే ప్రస్తుతం మలయాళంలోకి గ్రాండ్‌గా అడుగుపెడుతోంది. మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో, నేషనల్ అవార్డు గ్రహీత విష్ణు మోహన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్-ఇండియా యాక్షన్ థ్రిల్లర్ మూవీ ‘ఆపరేషన్ గంగా‘లో ఆమె నటిస్తోంది. తాజాగా మోహన్‌లాల్‌తో కలిసి దిగిన ఒక బ్యూటిఫుల్ పిక్‌ను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఆమె పెట్టిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఆ విశేషాలు చూద్దాం..చారిత్రాత్మక రెస్క్యూ ఆపరేషన్ కథాంశం: రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులు మరియు పౌరులను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన చారిత్రాత్మక ‘ఆపరేషన్ గంగ‘ ఆధారంగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ఇక దేశభక్తి మరియు ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో సాగే ఈ కథపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ‘శ్రీ గోకులం మూవీస్‘ బ్యానర్‌పై గోకులం గోపాలన్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.స్టార్ కాంబినేషన్‌తో క్రేజీ ప్రాజెక్ట్: ఈ చిత్రంలో మోహన్‌లాల్ సరసన భాగ్యశ్రీ బోర్సే నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, ఆదిల్ హుస్సేన్ మరియు పార్థిబన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇక ఈ సినిమాకు శాశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందిస్తుండగా, సౌత్ కొరియన్ స్టంట్ డైరెక్టర్ ఓ సే-యెంగ్ యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు. మోహన్‌లాల్‌పై భాగ్యశ్రీ ప్రశంసల జల్లు: ఇటీవల ‘లెనిన్‘ సినిమాతో కెరీర్‌లో తొలి భారీ హిట్ అందుకున్న భాగ్యశ్రీ బోర్సే, ఈ సక్సెస్ జోష్‌లోనే మలయాళ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తోంది. మోహన్‌లాల్‌తో కలిసి పనిచేస్తున్న అనుభూతిని పంచుకుంటూ సోషల్ మీడియాలో ఆయనతో ఉన్న పిక్‌ను షేర్ చేసింది. “ప్రియమైన మోహన్ లాల్ సార్, మీతో పని చేయడం నాకు ఎంతో గొప్ప అవకాశం.. ప్రతి రోజూ షూటింగ్‌లో మీ నుంచి చాలా విషయాలు నేర్చుకుంటున్నాను. మీరు నిజంగా అద్భుతమైన టాలెంట్ సార్“ అంటూ తనకున్న అభిమానాన్ని చాటుకుంది. ఫాన్స్ కూడా ఈ క్రేజీ కాంబో కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని కామెంట్లు పెడుతున్నారు. దిగ్గజ నటుడు మోహన్‌లాల్ పక్కన నటించే గోల్డెన్ ఛాన్స్ దక్కించుకోవడం భాగ్యశ్రీ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలవనుంది. ‘ఆపరేషన్ గంగా‘ సినిమాతో ఆమె మలయాళంలోనూ తన సత్తా చాటడానికి సిద్ధమవుతోంది. లెనిన్ సక్సెస్ తర్వాత వస్తున్న ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్ భాగ్యశ్రీ రేంజ్‌ను మరింత పెంచడం ఖాయం.

# సమంతకు భారీ ఊరట..

## డీప్‌ఫేక్‌లపై బాంబే హైకోర్టు సీరియస్



సినీ నటి సమంతకు బాంబే హైకోర్టులో భారీ ఊరట లభించింది. డీప్ ఫేక్‌లు, ఎఐ సాంకేతికతను దుర్వినియోగం చేసే వారిపరై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఇతరుల ఫోటోలనే మార్ఫింగ్ చేయడం తదితర చర్యలు ఇతరుల హక్కులను ఉల్లంఘించడం కిందకు వస్తుందని కోర్టు తెలిపింది. ఈ మేరకు సమంత పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం సమంతకు సంబంధించిన అనధికారిక కంటెంట్ తొలగించాలని ఆదేశించింది. కాగా.. సమంత వ్యక్తిత్వ హక్కులకు సంబంధించి బాంబే హైకోర్టులో పిటిషన్ వేసింది. ఎఐ ప్లాట్‌ఫామ్‌లు, ఈ కామర్స్ పోర్టల్స్, డిజిటల్ మీడియా సంస్థలలో తన పేరు, ఫోటోలు, తన వాయిస్‌ను అనధికారికంగా ఉపయోగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది. తన వ్యాపారం, గుడ్2విల్, ముంబైలో ఉన్నప్పటికీ చాలా వాణిజ్య కార్యకలాపాలు కోర్టు స్థానిక ప్రాదేశిక అధికార పరిధిని దాటి విస్తరించాయని సమంత తన పిటిషన్‌లో సమర్పించింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం సమంతకు సంబంధించిన అనధికారిక కంటెంట్‌ను తొలగించాలని కూడా కోర్టు ఆదేశించింది. సమంత పేరు, ఫోటోలు, గొంతు అనధికారికంగా ఉపయోగించకుండా నిరోధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణ డిసెంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది.